

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

మంగళవారం 20-01-2026 పేజీలు : 19


# కిక్కిరిసిన రోడ్లు..

2వ పేజీలో



➢ టోల్ గేట్ల వద్ద కిలోమీటర్ మేర నిలిచిన వాహనాలు ➢ ఎక్కడికక్కడ ట్రాఫిక్ క్లియర్ చేసిన పోలీసులు ➢ భారీగా ట్రాఫిక్ జామ్ ➢ ఆర్టీసీ కాంప్లెక్స్,రైల్వేస్టేషన్లు రద్దీ ➢ నగరానికి చేరుకుంటున్న జనం ➢ ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు ➢ నగర వాతావరణం ప్రశాంతంగా ఉంచడంలో పోలీసులు విజయవంతం

## ఉత్తరాంధ్రలో

# వాతావరణ మార్పులు..!

⇨ వర్షాలకు విరామం

⇨ ఉదయ వేళల్లో పొగమంచు అవకాశం



2వ పేజీలో

2వ పేజీలో



# రెచ్చిపోతున్న రౌడీ షీటర్లు...!

⇨ నిఘా లేకపోవడంతో అరాచకాలకు పాల్పడుతున్న రౌడీషీటర్లు ⇨ షీట్ ఒక్క దగ్గర అరాచకాలు వేరే దగ్గర ⇨ రూట్ మారుస్తున్న రౌడీలు ⇨ విచ్చలవిడిగా బరితెగింపు ⇨ భయాందోళనలో నగరవాసులు ⇨ కట్టడి చేయాలంటూ సీపీ కి విజ్ఞప్తి

## జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు

# స్వీకరించిన విద్యాధరి



2 లో

## ఇంటర్ పరీక్షల నిర్వహణా ఏర్పాట్లు

# పకడ్బందీగా ఉండాలి...



(వార్త 3వ పేజీలో)

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- జనవరి 27 నుంచి ప్రాక్టికల్స్, ఫిబ్రవరి 23 నుంచి థియరీ పరీక్షలు ప్రారంభం

# భార్యే ప్రధాన కుట్రకర్త..!



6వ పేజీలో

# వాహనాలతో కిక్కిరిసిన రోడ్లు...

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



సంక్రాంతి సెలవులు పూర్తి కావస్తుండడంతో నగరాన్ని విడిచి సొంత ఊర్లకు వెళ్లిన ఉద్యోగులు,వ్యాపారులు, విద్యార్థులు నగరానికి తిరుగు ముఖం పట్టారు. పల్లెల నుండి పట్టణాలకు ప్రయాణమయ్యారు.పండగ ముగుంచుకుని సొంత తిరుగు ప్రయాణం కావడంతో రహదారులు అన్ని వాహన రద్దీతో కిక్కిరిసిపోయాయి. టోల్ గేట్ల వద్ద భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.మూడు రోజులు ప్రశాంతంగా మారిన రహదారులు మళ్ళీ వాహనాలతో బిజీబిజీగా మారాయి. చాలామంది సొంత ఊర్లకు ద్విచక్ర వాహనాలలోనూ, కార్లలోనూ, బస్సులలోను, రైళ్లలోనూ కుటుంబాలతో సహా కలిసి వెళ్లారు. పెద్ద సంఖ్యలో జనం నగరం విడిచి వెళ్లడంతో ఇక్కడ రోడ్లన్నీ చాలావరకు నిర్మానుష్యంగా మారాయి. కొన్ని రోడ్లు అయితే 144 సెక్షన్ అమలు చేసే పరిస్థితిలో ఉన్నట్లు కనిపించాయి. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు చాలావరకు రోడ్లన్నీ ఖాళీగా ఉండేవి. పండగ సందర్భంగా సినిమాలకు, అలాగే సాయంత్రం అయితే బీచ్ కు వెళ్లి కుటుంబాలతో సరదాగా గడిపేవారు. ఈ పండగ సెలవుల్లో ఇక్కడున్న కొందరు స్థానికులు చాలా సంతోషంగా పండగనుచేసుకున్నారు. పండగ సెలవులు పూర్తి కావడంతో నగరం నుంచి సొంతూళ్ళకు వెళ్లిన వారు తిరిగి నగరానికి వస్తూ ఉండటంతో మళ్లీ నగరంలో జనకళ కనిపించింది.రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయాయి.ఎక్కడికక్కడ ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. టోల్ గేట్లు వద్ద అయితే కిలోమీటర్ పొడవనా వాహనాలు నిలిచిపోయాయి. అలాగే నగరంలో కూడా కొన్ని ప్రధాన రహదారులలోను, ప్రధాన జంక్షన్లోనూ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నగర పోలీసులు అప్రమత్తమయి ట్రాఫిక్ ఏర్పడిన ప్రాంతాలకు చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. అటు పాదచారులకు కానీ, ఇటు వాహనదారులకు కానీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరిస్థితులను పర్యవేక్షించారు. చూసుకున్నారు. అదేవిధంగా నగరంలో సంక్రాంతి సెలవులు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకున్నారు. ఎక్కడికక్కడ నిఘాను పెంచారు. అలాగే పాత నేరస్తులు, రౌడీషీటర్లు, రౌడీ గ్యాంగ్ లపై దిష్టి సారించారు. పోలీసులు కట్టుదిట్టమైన చర్యల వల్ల నగరంలో ఎక్కడ అసాంఘిక ఘటనలు జరగలేదు.గత ఏడాది తో పోలిస్తేఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు తక్కువేఅని చెప్పొచ్చు. పండగ సెలవులలో అయితే అస్సలు నేరాలు జరగలేదు. సెలవులు నేపథ్యంలో చాలా మంది సొంత ఊర్లకు నగరం విడిచి వెళ్లిన సరే పెద్ద సంఖ్యలో టూరిస్టులు ఇక్కడకు చేరుకున్నారు.విశాఖ నగరంలోని సుందర ప్రాంతాలను వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో టూరిస్టులు వచ్చినప్పటికీ ఇక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పోలీసులు సరైన చర్యలు తీసుకున్నారు. సంక్రాంతి పండుగ సెలవుల సమయంలో నగరం లో ప్రశాంత వాతావరణం నెలకొల్పడం లో విశాఖ సీపీ శంఖబత్ర బాగ్చి ముందస్తు ప్రణాళికల తో పోలీసులు సక్సెస్ అయ్యారనే చెప్పొచ్చు.

# రెచ్చిపోతున్న రౌడీ షీటర్లు..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



నగరం లో రౌడీషీటర్లు రెచ్చిపోతున్నారు. పోలీసుల మెతక వైఖరితో రౌడీ షీటర్ల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.పక్క స్టేషన్ లో రౌడీ షీట్ ఉన్న వ్యక్తులు మరో స్టేషన్ పరిధిలో బరితెగిస్తూ బయన్దోళనలకు గురు చేస్తున్నారు.దీనికి తోడు కొత్తగా పుట్టుకొచ్చిన కొన్ని అల్లరి గ్యాంగ్?లు ఈవ్?టీజింగ్?లకు పాల్పడడం,సెంటర్లలో చిన్న విషయానికి కూడా ఘర్షణకు దిగుతూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నారు.ఇటీవల నగరంలోనే పలు ఘటనలు చోటు చేసుకున్నాయి. అయితే పోలీసులు చేపడుతున్న చర్యలు తూతూ మంత్రంగా ఉండడంతో రౌడీ కార్యకలాపాలు రోజు రోజుకూ పెచ్చుమీరిపోతున్నాయన్న విమర్శలు విన్పిస్తున్నాయి. వీర ఆగడాలపై ఫిర్యాదు చేయడానికి బాధితులు ముందుకు రాకపోవడంతో రౌడీ కార్యకలాపాలు మరింత పెచ్చు మీరిపోతున్నాయి. కొన్ని ప్రాంతాలో ఏకంగా బహిరంగంగా మద్యం తాగుతూ ఇతరులకు ఇబ్బంది కల్పిస్తున్నారు. మహిళలు, యువతులు ఆప్రాంతాల్లో వెళ్లడానికి భయభ్రాంతులకు గురవుతున్నారు.దాడి దోపిడీ లు కు పాల్పడ్డాతున్నారు. నగరంలో శాంతి భద్రతలపై నగర వాసులు ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి నగరంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు.

## నిఘా వైఫల్యం...

రౌడీ షీటర్ల పై సరైన పోలీస్ నిఘా లేకపోవడంతో దానిని తమకు అనుకూలంగా మార్చుకుని పలు ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి విశాఖలో నేరాల నియంత్రణకు అహర్నిశలు శ్రమిస్తూ ఉంటే కింద స్థాయి అధికారులు మాత్రం సీరియస్ గా తీసుకోకుండా తూతూ మంత్రంగా తమ విధులు నిర్వహిస్తున్నారు.సిపి ఆదేశాలు కచ్చితంగా ఎవరూ పాటించకపోవడం వల్ల రౌడీషీటర్లు మరింతగా రెచ్చిపోతున్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్కడ ఉన్న రౌడీషీటర్లపై కచ్చితంగా నిఘా పెట్టాల్సి ఉంది.పోలీస్ నిఘా లేకపోవడంతోరౌడీ షీటర్ ధైర్యంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు.వారి పై నిఘా ఉంటే రౌడీ షీటర్లను ముందుగానే అడ్డుకునే అవకాశం ఉంటుంది. కానీ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ల పై పోలీసులు మెతకవైఖరి ప్రదర్శిస్తూ ఉండటం జరుగుతుంది.ఈ కారణంగానే రౌడీ షీటర్లు పలు అరాచకాలకు తెగబడుతున్నారు.కొన్ని స్టేషన్ పరిధిలో అనేకమంది రౌడీ షీటర్లు కౌన్సెలింగ్ హాజరు కాకుండా దుమ్మా కొట్టిన అడిగే నాధుడు కరువయ్యారు.

## రౌడీ షీటర్లపై కఠిన చర్యలు : సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి

రౌడీ కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా సహించేది లేదనిసిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నగరంలో ఎవరైనా అల్లర్లకు, గొడవలకు పాల్పడితే సహించేది లేదన్నారు. ఎవరైనా రౌడీ కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే రౌడీషీటర్ల పై తప్పనిసరి గా పోలీస్ నిఘా ఉంచాలని పోలీసు అధికారులకు ఆయన పేర్కొనడం జరిగింది. విశాఖలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎవరిని కూడా వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు.

# ఉత్తరాంధ్రలో వాతావరణ మార్పులు..!



**విశాఖపట్నం, జనవరి 19, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఈశాన్య రుతుపవన వర్షాలు పూర్తిగా నిలిచిపోయాయని భారత వాతావరణ శాఖ, అమరావతి కేంద్రం వెల్లడించింది.గత రెండు రోజులుగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో చెప్పుకోదగ్గ వర్షపాతం నమోదు కాకపోవడంతో పాటు, ఉత్తర భారతదేశం నుంచి దిగువ వాయుమండల పొరల్లో పొడి గాలులు వీయడం వల్ల వర్షాలకు అనుకూల పరిస్థితులు లేకపోయాయని తెలిపింది. సోమవారం నుంచి రాబోయే మూడు రోజుల పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పొడి వాతావరణం కొనసాగనున్నట్లు వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

## ఉత్తర-తూర్పు గాలుల ప్రభావం

ప్రస్తుతం ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ ప్రాంతంపై దిగువ ట్రోపోస్ఫియర్ పొరల్లో ఉత్తర మరియు తూర్పు దిశగా గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ గాలుల ప్రభావంతో వర్షాల ఏర్పాటుకు అవసరమైన తేమ తగ్గిపోయిందని, అందువల్ల పొడి వాతావరణం నెలకొంటుందని వెల్లడించారు. విశాఖ,అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో ఇదే పరిస్థితి విశాఖపట్నం,అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఈ రోజు, రేపు మరియు ఎల్లుండి వరకు వర్ష సూచనలు లేవని ఐఎండీ వెల్లడించింది. అన్ని జిల్లాల్లోనూ సాధారణంగా పొడి వాతావరణమే కొనసాగుతుందని పేర్కొంది.ఉదయ వేళల్లో మోస్తరు పొగమంచు ఉత్తరాంధ్రలోని ఒకటి లేదా రెండు ప్రాంతాల్లో ఉదయం పూట మోస్తరు పొగమంచు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా జాతీయ రహదారులు, కొండ ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## ఉష్ణోగ్రతల్లో గణనీయ మార్పు లేదు

రాబోయే ఐదు రోజుల పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతల నమోదులో గణనీయమైన మార్పు ఉండదని ఐఎండీ స్పష్టం చేసింది. రాత్రి వేళల్లో సాధారణ స్థాయి చలి కొనసాగుతుందని తెలిపింది.ప్రజలకు సూచనలు పొగమంచు ప్రభావం ఉండే ఉదయ వేళల్లో వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే హెడ్?లైట్లు వినియోగించాలని వాతావరణ శాఖ సూచించింది. రైతులు పొడి వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ పనులను ప్రణాళికబద్ధంగా కొనసాగించాలని తెలిపింది.

# జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన విద్యాధరి



**విశాఖపట్నం, జనవరి 19, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా గొబ్బిళ్ల విద్యాధరి బాధ్యతలు స్వీకరించారు. ఆదివారమే నగరానికి విచ్చేసిన ఆమె కలెక్టరేట్ ప్రాంగణంలోని కార్యాలయాలను, జేసీ కార్యాలయాన్ని ముందుగా పరిశీలించారు. అందుబాటులో ఉన్న అధికారులతో మాట్లాడి జిల్లాకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి నగరంలోనే బస చేసిన ఆమె సోమవారం ఉదయం 12.10 గంటలకు జేసీగా తన ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. సంబంధిత ఫైళ్లపై సంతకం చేసి బాధ్యతలను చేపట్టారు.అనంతరం మీటింగు హాలులో నిర్వహించిన పీజీఆరస్ లో భాగస్వామ్యమయ్యారు. జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, సిబ్బంది ఆమెకు పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరఫున స్వాగతం పలుకుతూ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమంగా కేసులు పెడుతున్నారంటూ

# గిరిజనుల ధర్నా

**శృంగవరపుకోట, జనవరి 19, మేజర్‌న్యూస్:** తాత తండ్రుల నుంచి పండించుకుంటున్న భూములలో నాటుకున్న నీలగిరి చెట్లను నరికినందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారంటూ మండలంలోని వెంకటరమణపేట పంచాయితీ కొండ మల్లీపూడి గ్రామ గిరిజనులు సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీసభ్యులు చెలికాని ముత్యాలు మాట్లాడుతూ. అమాయక ఆదివాసీలకు అక్షరజ్ఞానం లేదని ప్రశ్నించే తత్వం లేదని వారి యొక్క అమాయక తత్వాన్ని అలుసుగా తీసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారికి అనుకూలంగా రెవెన్యూ అధికారులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు కొమ్ముకాస్తున్నారని 1970నాటికి ముందునుంచి ఆదివాసీ గిరిజన బిడ్డలు శృంగవరపుకోట మండలం కొండమల్లిపూడి రెవెన్యూ పరిధిలో ప్రభుత్వానికి చెందిన భూమిని సాగు చేసు ఉంటున్నారని ఈ ఆదివాసి పేదగిరిజనులకు1996 లో అప్పటి ప్రభుత్వం ఆదివాసి గిరిజనుల సాగులో ఉన్న భూమిలో 15 కుటుంబాల వారికి ఇల్లు పట్టాలు మంజూరు చేసి ఉన్నారు అలాగే 2023 లో కూడా మరి కొంతమందికి ప్రభుత్వం ఇల్లుపట్టారు మంజూరు చేశారని. పట్టాలి ఇచ్చినటువంటి స్థలం మొత్తం 22 ఏ లో ఉన్నదని మరి ఈ భూమి ప్రభుత్వంది అయినప్పుడు ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు ఎలా చేశారు వారికి ఆ భూమి రిజిస్ట్రేషన్ ఎలా జరిగింది ప్రైవేట్ వ్యక్తి పేరు నా ప్రభుత్వ ఆస్తులకు రక్షణ ఉండదా 1996 లోను కూడా ఈ భూమి 22 ఏ లో ఉంది 2026లో కూడా 22 ఏ లోనే ఉంది అలాంటప్పుడు ఆ భూమి క్రయ విక్రయాలు ఎలా జరిగాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వభూముల రికార్డులు తారుమారుచేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని సాగులో ఉన్న ఆదివాసి గిరిజనులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు

## అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 19, మేజర్‌న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోదీ జనవరి 17, 18 తేదీలలో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. ఈ రైళ్లు దక్షిణ మరియు తూర్పు భారతదేశాన్ని ఈశాన్య ప్రాంతంతో కలుపుతాయి. నాగర్ కోయిల్ జంక్షన్ న్యూ జల్పైగురి నాగర్ కోయిల్ జంక్షన్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నంబర్లు 20604 / 20603 జనవరి 25 నుండి ప్రతి ఆదివారం 23:00 గంటలకు నాగర్ కోయిల్ జంక్షన్ నుండి బయలుదేరుతుంది. జనవరి 28 బుధవారం 05:00 గంటలకు న్యూ జల్పైగురి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణం జనవరి 28 నుండి ప్రతి బుధవారం 16:45 గంటలకు న్యూ జల్పైగురి నుండి బయలుదేరుతుంది. జనవరి 30 న శుక్రవారం 23:00 గంటలకు నాగర్ కోయిల్ జంక్షన్ చేరుకుంటుంది. తిరుచిరాపల్లి జంక్షన్ న్యూ జల్పైగురి – తిరుచిరాపల్లి జంక్షన్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నంబర్లు 20610 / 20609 జనవరి 28 నుండి ప్రతి బుధవారం 05:45 గంటలకు తిరుచిరాపల్లి జంక్షన్ నుండి బయలుదేరుతుంది. జనవరి30 న శుక్రవారం 05:00 గంటలకు న్యూ జల్పైగురి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణం జనవరి 30 నుండి ప్రతి శుక్రవారం 16:45 గంటలకు న్యూ జల్పైగురి నుండి బయలుదేరుతుంది.ఫిబ్రవరి 01 న ఆదివారం 16:45 గంటలకు తిరుచిరాపల్లి జంక్షన్ చేరుకుంటుంది. కోచ్ కంపోజిషన్. 22 కోచ్‌లు జనరల్ సెకండ్ క్లాస్ సిట్టింగ్ – 11, స్లీపర్ క్లాస్ – 8, సెకండ్ క్లాస్ కమ్ లాగేజ్ వాన్ – 2, ప్యాంట్రీ కార్ – 1 ఈస్ట్ కోస్ట్ రైల్వేలో స్టాప్‌లు:లి దువ్వాడ, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, పలాస, సోంపేట, ఇచ్చాపురం, బ్రహ్మపురం, బాలుగావ్, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, కటక్, జాజ్‌పూర్ కియోంజర్ రోడ్ భద్రక్.



# దేశభక్తి సందేశంతో ఏపీ తీరాల్లో వందేమాతరం సైక్లోథాన్..

**● వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్-2026 ● 964 కి.మీ. దేశభక్తి యాత్ర: ఏపీ తీరాల్లో వందేమాతరం సైక్లోథాన్ ● ఏపీ లో 8 రోజులు.. శ్రీకాకుళం నుంచి నాయుడుపేట వరకు సైక్లింగ్ యాత్ర ● విశాఖలో ఫిబ్రవరి 7న ఆర్కే బీచ్ వద్ద భారీ కార్యక్రమం**

**- సి.ఐ.ఎస్.ఎఫ్ డీఐజీ డాక్టర్ యం.జి. రాఘువేంద్రకుమార్**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



వందేమాతరం గీత రచనకు 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా దేశభక్తి భావాలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో భారత ప్రభుత్వ కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సి.ఐ.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా 'వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్--2026' రెండో ఎడిషన్ నిర్వహిస్తున్నట్లు సి.ఐ.ఎస్.ఎఫ్ డిప్యూటీ ఇన్?స్పెక్టర్ జనరల్ డాక్టర్ యం.జి. రాఘవేంద్ర కుమార్ తెలిపారు. సోమవారం విశాఖ హార్బర్ పార్క్ పోర్ట్ గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ "సురక్షిత తీరాలు – – సమృద్ధ భారతం" అనే నినాదంతో చేపట్టిన ఈ సైక్లోథాన్ దేశవ్యాప్తంగా 9 తీరప్రాంత రాష్ట్రాల గుండా సుమారు 6,500 కిలోమీటర్లు ప్రయాణిస్తోందని వివరించారు.ఈ సైక్లోథాన్ ఫిబ్రవరి 4 న చిలికా..సోంపేట వద్ద ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించి, రాష్ట్రంలో 8 రోజుల పాటు 964 కిలోమీటర్లు సాగనుందని తెలిపారు. ఈ యాత్రలో శ్రీకాకుళం, విశాఖపట్నం,కాకినాడ, మచిలీపట్నం,చీరాల, కావలి,నాయుడుపేట వంటి కీలక తీర ప్రాంతాలు చేయనున్నట్లు వెల్లడించారు.యాత్రలో భాగంగా ఫిబ్రవరి 6న 11వ రోజు సైక్లోథాన్ విశాఖపట్నం చేరుకోనుండగా, ఫిబ్రవరి 7న ఆర్కే బీచ్ వద్ద భారీ బహిరంగ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.తీరప్రాంత భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ సైక్లోథాన్ ప్రధాన లక్ష్యమని డీఐజీ తెలిపారు. ముఖ్యంగా తీర గ్రామాల్లో నివసించే మత్స్యకారులను దేశ భద్రతలో భాగస్వాములుగా మార్చడం,అనుమానాస్పద కార్యకలాపాలపై అప్రమత్తత పెంచడం ఈ యాత్ర ఉద్దేశమన్నారు. అలాగే పాఠశాల విద్యార్థులు, యువతలో దేశభక్తి భావాలను పెంపొందించడం, భద్రతా దళాల్లో చేరేందుకు ప్రోత్సహించడం, సైక్లింగ్ వంటి శారీరక వ్యాయామాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం కూడా ఈ కార్యక్రమంలోని ముఖ్య లక్ష్యాలుగా పేర్కొన్నారు. యాత్ర మార్గంలో కొప్పిలి, ఉప్పాడ,తాళ్లపాలెం, రామపురం,తుమ్మలపెంట వంటి తీర గ్రామాల్లో సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.తీరప్రాంత భద్రతతో పాటు జాతీయ సమగ్రతను చాటిచెప్పే ఈ వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్--2026 కార్యక్రమం ఫిబ్రవరి 22న ముగియనుందని, ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని సి.ఐ.ఎస్.ఎఫ్ అధికారులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముందుగా సైక్లోథాన్--2026 కు సంబంధించిన ఏవీ మరియు టీజర్ వీడియోలను ప్రదర్శించారు. ఈ




కార్యక్రమంలో సీనియర్ కమాండెంట్ సతీష్ కుమార్ బాజ్?పాయి, కమాండెంట్ జితేంద్ర బాబుతో పాటు ఇతర సి.ఐ.ఎస్.ఎఫ్ అధికారులు పాల్గొన్నారు

# ఇంటర్ పరీక్షల నిర్వహణా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి...

**85 కేంద్రాల్లో థియరీ, 138 కేంద్రాల్లో ప్రాక్టికల్స్, హాజరుకానున్న 81వేలమంది**



**విశాఖపట్నం, జనవరి 19, మేజర్‌న్యూస్:** ఈ ఏడాదిజనవరి,ఫిబ్రవరి, మార్చి నెలల్లో వేర్వేరు తేదీల్లో జరగనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్, థియరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రానికి ఒక ఛీప్ సూపరింటిండెంట్, సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పరీక్షా పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలని, నిరంతర విద్యుత్ సరఫరా, హైస్పీడ్ నెట్ సదుపాయం ఉండాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకొనే విధంగా అదనపు బస్సులను నడపాలని ఆర్‌టిసి అధికారులకు సూచించారు. అన్ని కేంద్రాల వద్దా తాగునీటి సదుపాయం కల్పించాలని, పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. ముందుగా ఆయా పరీక్షా కేంద్రాలను విద్యాశాఖ, ఇతర సంబంధిత అధికారులు పరిశీలించాలని, అన్ని వసతులూ ఉన్నాయో లేదో చూసుకోవాలని చెప్పారు.

### 85 కేంద్రాల్లో థియరీ, 138 కేంద్రాల్లో ప్రాక్టికల్స్..

### హాజరుకానున్న 81 వేల మంది

ఈ నెలాఖరు నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షలకు 81,001 మంది హాజరవుతున్నారని, 85 కేంద్రాల్లో థియరీ పరీక్షల జరుగుతుండగా, 138 కేంద్రాల్లో ప్రాక్టికల్స్ జరగనున్నాయని కలెక్టర్ వివరించారు. ఇంటర్ తొలి ఏడాదిలో 40,165 మంది, ద్వితీయ ఏడాదిలో 40,836 మంది పరీక్షలు రాస్తున్నారన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఒకేషనల్ గ్రూపుల వారికి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, సాధారణ గ్రూపుల విద్యార్థులకు ఫిబ్రవరి 01 నుంచి 10వ తేదీ వరకు ప్రాక్టికల్స్ ఉంటాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. థియరీ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 23వ తేదీ వరకు జరగనున్నాయని వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9.00 నుంచి 12.00 గంటల వరకు జరుగుతాయని, ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జనవరి 21న ఉదయం 10.00 నుంచి 1.00 వరకు జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జనవరి 23న ఉదయం 10.00 నుంచి 1.00 గంట వరకు ఉంటుందని పేర్కొన్నారు. ప్రాక్టికల్స్ ఉదయం 9.00 నుంచి 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతాయని వివరించారు. సమావేశంలో ఆర్.ఐ.వో. మురళీధర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, ఎస్.ఎస్.ఎ. పీవో చంద్రశేఖర్, డీవీఈవో, వైద్యారోగ్య, ఆర్టీసీ, విద్యుత్, పోలీస్, రెవెన్యూ, పోస్టల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీడీవో కార్యాలయంలో పీజీఆర్ఎస్ నిర్వహణ, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై సమీక్ష



**బాడంగి, జనవరి 19, మేజర్ న్యూస్ :** ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం మండల కార్యాలయంలో పీజీఆరచవతీతీచస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి విజయనగరం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేదని, ఇక్కడే ఫిర్యాదు చేస్తే సమయం, డబ్బు ఆదా అవడంతో పాటు సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. మండల ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్వేను సకాలంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని సూచించారు.

# తృటిలో తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం

**– 85 మంది ప్రయాణికుల్లో ఏడుగురికి గాయాలు – డ్రైవర్‌కి మూర్ఛరావడమే ప్రమాదానికి కారణం**



**చీపురుపల్లి జనవరి 19 మేజర్ న్యూస్ :** గరివిడి మండలం అప్పన్నవలస గ్రామం సమీపంలో శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఏడుగురు ప్రయాణికులు గాయపడ్డారు. రాజాం నుంచి విజయనగరం వైపు వెళ్తున్న విజయనగరం డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు ఏపీ 03 జెడ్ 5033 ఉదయం 11 గంటల సమయంలో రాజాం నుంచి విజయనగరం వెళ్ళే రహదారి గరివిడి మండలం అప్పన్నవలస గ్రామం వద్ద అదుపు తప్పి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. బస్సు డ్రైవర్? అప్పన్నగురువులు అకస్మాత్తుగా మూర్ఛ వ్యాధికి గురి కావడంతో ప్రమాదం సంభవించినట్టు ప్రయాణీకులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 51 మంది మహిళలు సహా మొత్తం 85 మంది ప్రయాణికులు ఉన్నారని, వీరిలో ఏడుగురు ప్రయాణికులు గాయపడగా వారిని వెంటనే చికిత్స నిమిత్తం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టడంతో పాటు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ప్రమాదవశాత్తు బస్సు మరో వాహనాన్ని ఢీ కొన్నా, రోడ్డుపైనే బోల్తా పడినా భారీ ప్రమాదం జరగడంతో పాటు ఎంతమంది మృతి చెందేవారో అంటూ తల్చుకుని ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు.

# సైబర్ నేరాలు మహిళల భద్రతపై సదస్సు

**గుర్ల, జనవరి19 (మేజర్ న్యూస్) :** మండలంలో చింతలపేట,నడుపూరు,ఆనందపురం గ్రామాలలో తమ సిబ్బందితో పర్యటించి సైబర్ నేరాలు,మహిళల భద్రతపై గుర్ల ఎసచవతీతీచ పి.నారాయణరావు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత సైబర్ మోసాలుకు గురవుతున్నారని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని విరిగా సరస్రావనం ధరించి ప్రయాణం చేయాలని లేదంటే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా ఉద్యోగాలు ఇస్తానంటూ యువతని ఆకర్షించి మోసం చేసిన వారిపై తప్పనిసరిగా జాగ్రత్తగా ఉడాలని అటువంటి వారిపై వెంటనే పోలీసులు సంప్రదించాలని సూచించారు.మహిళ కూడా జాగ్రత్తగా ఉండాలని ఈ మధ్యన మహిళలు మోసాలకు గురవుతున్నారని గుర్తుచేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అంతేకాకుండా



రోజు సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు, ఉద్యోగ మోసాలు, ప్రైవేట్ చిట్ ఫండ్ మోసాలు మరియు మత్తు పదార్థాల నిరోధంపై అవగాహన కల్పించారు. ప్రజలు అప్రమత్తంతోనే మోసాలు గురికాకుండా ఉంటారని అన్నారు.అలాగే చట్టపరమైన భద్రత చర్యలను పాటించాలని సూచించారు.అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామంలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఎల్.కె.ఎస్.పురంలో ఎన్‌టిఆర్ విగ్రహం ద్వాంసం చేసిన వ్యక్తుల అరెస్ట్ : డిఎస్పీ

**లక్కవరపు కోట జనవరి 19 (మేజర్ న్యూస్) :** మండలంలోని లక్క వరపు కోట సీతారాం పురం గ్రామం లో ఈ నెల 15 వ తేది రాత్రి వేల గ్రామం లో విశాఖపట్నం అరకు ప్రధాన రహదారి ప్రక్కన వున్నా మాజీ సి ఏం దివంగత ఎన్ టి రామారావు విగ్రహం ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ద్వాంసం చేశారు ఈ క్రమం లో టీడీపీ నాయకురాలు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆదేశాలు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు ఈ క్రమం లో ముక్కా సతీష్ కుమార్ అనే వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు ఇదే గ్రామంకి చెందిన తూర్పటి అనిల్ అలాగే కొట్యాడ పంచాయతీ నాయుడు పేట గ్రామంకి చెందిన జుత్తాడ రవి చంద్ర ఆనే ఇద్దరు యువకులు ఈ విగ్రహం ద్వాసంలో పాల్గొన్నట్లు తెలిసింది అని ఇది రాజకీయ దురుద్దేశం తో జరిగిన నట్లు ప్రాథమిక విచారణ లో తేలింది అని విజయనగరం డిఎస్పి ఆర్ గోవింద రావు తెలిపారు వీరిని గొలజామ్ గ్రామ జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ద్విచక్ర వాహనం ను అలాగే విగ్రహం ద్వాంసం కి ఉపయోగించిన ఇనుప రాడ్ లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం ఎల్ కోట పోలీస్ స్టేషన్ లో అయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిందుతుల్ని



విలేకరుల ముందు ప్రవేశ పెట్టారు ఈ సందర్భంగా డి ఎస్ పి మాట్లాడుతూ తూర్పటి అనిల్ అలాగే జుత్తడ రవి చంద్ర అనే వారు వైసీపీ పార్టీ అభిమానులు అని వీరు 15వ తేది రాత్రి 12 గంటల సమయం లో ఇనప రాడ్లు తో ద్విచక్ర వాహనం పై వచ్చి సీతారాం పురం వద్ద గల ఎన్ టి ఆర్ విగ్రహం ద్వాంసం చేసినట్లు విచారణ లో తేలింది అని ఇది ఎందుకు చేశారు ఎవరు చేయమన్నారు అనే విషయాలు పై విచారణ చేస్తున్నామని తెలిపారు ఏది ఏమైనా ఇలాంటి సంఘ విద్రోహక చర్యలకు ఎవరు పాల్పడి శాంతి భద్రతలకు విఘతం కలిగించినా ఉపేక్షించేది లేదని గ్రామాలలో వున్నా నాయకులు తమ తమ పార్టీ అభిమానులకు ఇటువంటి పనులు చేయకుండా ఉండేలా అవగాహనా కల్పించాలని అని సూచనలు చేశారు ఇలాంటి పనులు చేసి కేసుల్లో ఇరుక్కుంటే యువత భవిష్యత్తు నాశనం అవుతుంది అన్నారు ఈ సందర్భంగా కేసు ను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేసిన సిఐ ఎల్ అప్పలనాయుడును పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు ఈ కార్యక్రమంలో సిఐ అప్పలనాయుడు ఎస్ఐ నవీన్ పడాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పశు సంపదను అభివృద్ధి చేద్దాం

**ఈ నెల 19 నుండి 31 వరకు పశు వైద్య శిబిరాలు**

**భోగాపురం ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు ఉమాపాత్రోశంకర్**



**భోగాపురం, జనవరి 20, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పశుసంపదని అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో చొరవ తీసుకుంటుందని, ఇందుకోసం పాడి రైతులు పశు బీమా పథకాలతో పాటు, పశు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని భోగాపురం ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు ఉమాపాత్రోశంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19 నుండి 31వరకు 22 పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ముందుగా సోమవారం డెంకాడ మండలం అక్కివరం యాతపేట గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరంలో 250 గొర్రెలకు మూడు 30 లేక దూడలకు ఏలిక పాముల మందులు, గర్భ కోస వ్యాధుల నివారణ చికిత్సలతో పాటు వైద్య శిబిరాల ప్రాముఖ్యతను తెలియ జేసే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏదైనా పశువు ప్రమాదం చేత చనిపోతే పాలు ఇచ్చే రెండు నుండి పది సంవత్సరాల సంకరజాతి ఆవులకు రూ.30వేలు పరిహారం, గేదెలకు అయితే రూ.30వేలు నాటుపశుకి రూ.15వేలు ఇవ్వడమే కాకుండా ఎద్దులకు రెండు సంవత్సరాలు పైబడిన దున్నలకు రూ.15 వేలు పసుభీమా చెల్లిస్తారని తెలియజేసారు.

## ఏపిటిఎఫ్ దైనందిని ఆవిష్కరణయ : ఇఓ తిరుమలప్రసాద్

**రామభద్రపురం మేజర్ న్యూస్ 19 డిసెంబర్ :** 78 సంవత్సరాల ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర గల ఆంధ్రప్రదేశ్ టీచర్స్



ఫెడరేషన్ ఉపాధ్యాయుల సౌకర్యార్థం సేవా నిబంధనలతో కూడిన దైనందిని రూపొందించింది దానిని ఏపీ టీఎఫ్ రాష్ట్ర నాయకులు జెసి రాజు ఆధ్వర్యంలో సోమవారం రామభద్రపురం విద్యావనరుల కేంద్రంలో మండల విద్యా శాఖాధికారి తిరుమలప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్ఈఓ మాట్లాడుతూ దైనందినిలో ఉపయోగకరమైన అవసరమైన సమాచారాన్ని పొందుపరచారని ఉపాధ్యాయులకు ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. వీరితో సిఆర్పిలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగులకు ఘన సత్కారం



**నెల్లిమర్ల, జనవరి 19, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నగర పంచాయతీలో పనిచేస్తూ ఉద్యోగోన్నతి పొందిన ముగ్గురు ఉద్యోగులను సోమవారం ఘనంగా సత్కరించారు. చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ రామారావు, కమిషనర్ జనార్ధనరావు, నాయకులు లెంక అప్పలనాయుడు వారిని సత్కరించారు. మేనేజర్ జయరాం రెవెన్యూ అధికారిగా, సీనియర్ అసిస్టెంట్ రమణ మేనేజరుగా ఉద్యోగోన్నతి పొందారు. అకౌంటెంట్ చంటి బొబ్బిలి మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. వారి సేవలను చైర్ పర్సన్ కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు పంచాది కిరణ్, బయిరెడ్డి కల్యాణ్ చక్రవర్తి, కలిశెట్టి కన్నంనాయుడు, బంగారు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**– పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్**



**కోటబొమ్మాళి, జనవరి 19, మేజర్‌న్యూస్:** ఈ నెల 19వ తేదీ నుంచి 31 వరకు, అనగా 13 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలు చేసుకోవాలని పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు కింజరాపు హరివరప్రసాద్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పశువుల ఆరోగ్యం పాడి రైతుల సౌభాగ్యం అనే లక్ష్యంతో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు కోటబొమ్మాలి మండలములో ఉడికలపాడు గ్రామంలో సందడిగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అలాగే మండలములో అక్కయవలస, నిమ్మాడ లలో కూడా ఈ కార్యక్రమాలు జరిగాయి. మొత్తం మండలములో సుమారు 3200 పైగా మేకలు,గొర్రెలకు, 462 పశువులకు నట్టల నివారణ మందులు మందులు ఇవ్వబడినాయి, 24 గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయడం జరిగినది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము రైతులు, పశు పపోషకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుందనీ అన్నారు ఈ పశు వైద్య శిబిరాల ద్వారా ద్వారా జ్వరము, జీర్ణ సమస్యలు, గాయాలు వంటి వాటికి చికిత్స చేస్తారు.పరాన్నజీవుల నియంత్రణకు డి వార్మింగ్ , అంటువ్యాధుల నుంచి రక్షణకు వ్యాక్సినేషన్, గర్భకోశ చికిత్సలు, పాల ఉత్పత్తి ,పోషణపై వైద్యుల సలహాలు, పశువుల సంరక్షణ, పోషకాహారం పై అవగాహన కల్పించనున్నారు.తద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి పాల దిగుబడి, ఎదుగుదల ఉత్పాదికత పెరగనున్నాయి. అలాగే పశుభీమా పథకాన్ని ప్రభుత్వ అమల్లోకి తీసుకువచ్చింది.ఈ పథకం కింద భీమా ప్రీమియం లో 85% రాయితీని ప్రభుత్వం భరిస్తుంది. రైతులు కేవలం 15% చెల్లిస్తే సరిపోతుంది. ఒక రైతుకు గరిష్టంగా 10 ఆవులు లేదా గేదెలు , 100 గొర్రెలు లేదా మేకలు, 50 పందులకు భీమా పొందడానికి అవకాశం కల్పించారు. స్త్రీ లింగ నిర్ధారణ వీర్యంతో.. మేలు రకం ఆబోతుల వీర్యకణాలతో శాస్త్రవిజ్ఞాన పరిమళాలతో పాల వెల్లువకు శ్రీకారం చుట్టింది. ఒక లింగ నిర్ధారణ వీర్యం ఖరీదు 1800 రూపాయలు ఉండగా..కేవలం 150 రూపాయలకే రైతుకి అందిస్తుంది. టెక్కలి నియోజక వర్గానికి రెండు సంచార పశువైద్య వాహనాలు ఇవ్వటం జరిగింది. వీటిలో ఒక దాని ద్వారా నిర్దేశిత గ్రామాన్ని సందర్శించి , ఒక పూట ఆ గ్రామంలో ఆ వాహనం నుంచి అవసరమైన ప్రాథమిక చికిత్సలను అందించడం జరుగుతుంది .ఇంకో వెహికల్ ద్వారా అత్యవసర సమయములో డాక్టర్ వద్ద తీసుకురాలేని పశువులను డాక్టర్ వద్దకు తీసుకు వెళ్లేందుకు అనుగుణంగా వాడనున్నారు. దీనికి గాను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య సమయంలో 1962 అను టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి రైతు తన వివరాలు నమోదు చేయవలసి ఉంటుంది. ఈ కార్యక్రమములో బోయిన గోవిందరాజులు ,బోయిన రమేష్, వెలమల విజయలక్ష్మి ,కామేశ్వరరావు, గొండు లక్ష్మణరావు, డాక్టర్ కంచారాన రాజగోపాలరావు , సంయుక్త సంచాలకులు, డాక్టర్ చందక నరసింహులు, టెక్కలి ఉప సంచాలకులు, డాక్టర్ మంద లోకనాథం కోటబొమ్మాళి సహాయ సంచాలకులు, డాక్టర్ ఆర్,కిషోర్ , పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల సహాయ సంచాలకులు , డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ ప్రజ్ఞ చైతన్య, సంచార వాహన సిబ్బంది ప్రతినిధి స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ జి.గంగరాజు, రాజేష్ , డాక్టర్ శిరీష ,డాక్టర్ దివ్య మరియు సిబ్బంది రోహిత్, నరేంద్ర, మండలంలోని వివిధ రైతు సేవా కేంద్రాల పశు సంవర్ధక సహాయకులు మరియు సిబ్బంది , పాడి రైతులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎ 3 మార్కుల ఎంట్రీలను, శతశాతం పూర్తి చేయాలి

**: ఎంఈఓ, కె. రాంబాబు**



**హిరమండలం, జనవరి 19, మేజర్‌న్యూస్:** మండలం లోని, అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, చదువుతున్న విద్యార్థుల త్రీ మార్కులను ,శతశాతం ఆన్లైన్ ఎంట్రీ లను పూర్తి చేయాలని, మండల విద్యాశాఖ అధికారి కె. రాంబాబు ఆదేశించారు. సోమవారం మండలంలో గల ఎంపీపీ ఎస్ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సందర్భంగా, మాట్లాడుతూ ప్రస్తుతం సంక్రాంతి సెలవులు తర్వాత పాఠశాలలో పిల్లల హాజరు తక్కువగా ఉంటుందని, ఈ సమయంలో, ఆయా ఉపాధ్యాయులు, ఇటీవల నిర్వహించిన, ఎఫచవతీతీచ త్రీ పరీక్షలకు సంబంధించిన మార్కులను, శతశాతం ఆన్లైన్లో ఎంట్రీ, పూర్తి చేయాలని ,ఎంఈఓ పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థుల హాజరు పెంచేందుకే ,ఆయా తల్లిదండ్రులతో సంప్రదించి విద్యార్థులు సెలవులు అనంతరం, తిరిగి పాఠశాలకు హాజరయ్యే విధంగా, ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని ,ఆయన ఆదేశించారు, అదేవిధంగా 75 డేస్ ప్రోగ్రామును, ప్రాథమిక పాఠశాలలో పగడ్బందీగా అమలు చేయాలని, మరియు 100 డేస్ యాక్షన్ ప్లాన్, అన్ని ఉన్నత పాఠశాలలో, అమలు చేస్తూ, ఈ ప్రోగ్రాం కార్యక్రమాలను, ఆయా లీపు యాప్ లో, ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఎంఈఓ ఆదేశించారు. అదేవిధంగా విద్యా శక్తి కార్యక్రమం, హైస్కూల్లో సాయంత్రం నాలుగు నుండి ఐదు వరకు నిర్వహించాలని ,ఆయన ఆదేశించారు. అదేవిధంగా త్వరలో జరగనున్న, గణతంత్ర దినోత్సవ వేడుకలకు గాను, అన్ని పాఠశాలల్లోనూ, వ్యాసరచన ,క్విజ్. డిబేటింగ్, వంటి పోటీలను, విద్యార్థులకు నిర్వహించి ,విజేతల జాబితాలను సిద్ధం చేయాలని, ఆయన ఆదేశించారు. ఈ తనిఖీలో సిఆరచవతీతీచంటి మరియు ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పడుకుంది..!

**– స్పందించని పంచాయతీ – వ్యాధులు ప్రబలే ప్రమాదం**

**– భయపడుతున్న ప్రజలు – గతంలో ఇంత దారుణం చూడలేదు : మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మదీనా**



**నరసన్నపేట, జనవరి 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ యంత్రాంగం చెత్త సేకరణలో చతికల పడింది. సంక్రాంతి ముందు నుండి వీధులలో చెత్త సేకరణ నిలిచిపోవడంతో పారిశుధ్య సమస్య తలెత్తింది. వీధుల్లో పేరుకుపోయిన చెత్త నిలువలను పందులు చెల్లా చెదురుగా విసిరి పడేయడంతో, వీధులన్నీ దుర్గంధ భరితంగా మారుతున్నాయి. వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. స్పందించవలసిన అధికారులు కనీస చర్యలు తీసుకోవడంలో విఫలమైనట్లు కనిపిస్తుంది. పారిశుద్ధ కార్మికులు అందుబాటులో ఉన్నప్పటికీ చెత్త సేకరణలో గ్రామపంచాయతీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ మదీనా ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎంతోమంది ఈవోలు నరసన్నపేట మేజర్ పంచాయతీలో పనిచేశారని, ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదని, ఒకటి రెండు రోజులు సమస్య ఏర్పడినా వెంటనే చర్యలు చేపట్టే వారిని, ప్రస్తుతం ఇన్చార్జ్ ఈవో పట్టించుకోకపోవడం, పారిశుధ్య కార్మికులు వీధుల్లో చెత్త నిలువలు తొలగించకపోవడం, మేస్త్రీల పర్యవేక్షణ కొరవడం దీనికి ప్రధాన కారణమని, పారిశుధ్య సమస్య అత్యంత ప్రమాదకరమని, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యానికి ప్రభుత్వ అధికారులు సమాధానం చెప్పవలసి ఉంటుందని షేక్ మదీనా అన్నారు. అధిక పట్టణ జనాభా కలిగిన మేజర్ పంచాయతీలో గ్రామపంచాయతీ ప్రధమకర్తవ్యమైన చెత్త సేకరణ నిర్వహించకపోవడం అత్యంత దారుణమని, మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులైనా పారిశుధ్య సమస్య దృష్టి సారించాలని , చెత్త సేకరణలోని అధికారుల అలసత్వం పై చర్యలు చేపట్టాలని, పట్టణ ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ప్రభావం చూపే పారిశుధ్య సమస్యపై ప్రజా ప్రతినిధులైన దృష్టి సారించాలని, షేక్ మదీనా విజ్ఞప్తి చేశారు.




# ఆకాశ వీధిలో విహరిద్దాం..

**– డచ్ బంగ్లా వద్ద హెలికాప్టర్ రైడ్‌ను ప్రారంభించిన కలెక్టర్ – నేటి నుంచి ఆర్ట్స్ కళాశాలలో హాట్ ఎయిర్ బెలూన్ సందడి**



**శ్రీకాకుళం, జనవరి 19, మేజర్‌న్యూస్:** రథసప్తమి వేడుకలను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు సరికొత్త అనుభూతిని అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, ఆకాశ వీధిలో విహరించాలనుకునే వారి కోసం హెలికాప్టర్ రైడ్ తో పాటు హాట్ ఎయిర్ బెలూన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం నగరంలోని డచ్ బంగ్లా వద్ద హెలికాప్టర్ రైడ్ ను ఆయన కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హెలికాప్టర్ పైలట్‌కు ఆయన పూలమాల వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు హెలికాప్టర్ రైడ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. దీనికోసం ఒక్కొక్కరికి రూ. 2200గా ధర నిర్ణయించామని, ఆఫ్‌లైన్ టికెట్ల ద్వారా ఎవరైనా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. డచ్ బంగ్లా వద్ద సందర్శకుల కోసం ప్రత్యేక వసతులు కల్పించామన్నారు. జిల్లాలోనే తొలిసారిగా ఆర్ట్స్ కళాశాల మైదానంలో హాట్ ఎయిర్ బెలూన్ సదుపాయాన్ని మంగళవారం నుంచి ప్రారంభిస్తున్నామని, దీనికి టికెట్ ధర రూ. 1000గా నిర్ణయించినట్లు వెల్లడించారు.

## – అరగంటలోనే సూర్య భగవానుడి దర్శనం

రథసప్తమి పర్వదినాన అరసవల్లికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ చెప్పారు. గతంలో 45 నిమిషాలు పట్టే దర్శన సమయాన్ని ఈసారి 30 నిమిషాలకే తగ్గించేలా ఆరు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశామన్నారు. ఉచితంతో పాటు రూ. 100, రూ. 300, రూ. 500 టికెట్లు కూడా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. సుమారు రెండు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, పటిష్టమైన బందోబస్తు, సీసీ కెమెరాలు, టెలివిజన్ సెట్లతో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. వీఐపీల కోసం ప్రత్యేక లైన్లు ఉన్నప్పటికీ, సామాన్య భక్తులకు ఎక్కడా అడ్డంకి లేకుండా నేరుగా దర్శనం కలిగేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ నెల 23వ తేదీ నుంచి శోభాయాత్ర, లేజర్ షో, డ్రోన్ షో, బాణాసంచా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని కలెక్టర్ వివరించారు. ముగింపు రోజున థమన్ సంగీత విభావరి అలరిస్తుందని చెప్పారు. అప్పటి వరకు ప్రతిరోజూ ఆర్ట్స్ కళాశాల, కె.ఆర్. స్టేడియంలలో ఫుడ్ ఫెస్టివల్, డ్వాక్రా బజారు, ఎగ్జిబిషన్ స్టాళ్లు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

# సూర్య పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన

**: ఎమ్మెల్యే బొగ్గు**



**పోలాకి, జనవరి 19, మేజర్‌న్యూస్:** సూర్య పత్రిక క్యాలెండర్ ను ఎమ్మెల్యే బొగ్గు రమణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్య పత్రిక అధినేతకు మరియు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సూర్య ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

# భార్యే ప్రధాన కుట్రకర్త...!

● అక్రమ సంబంధమే హత్యకు కారణం ● తెనాలిలో పరిచయం.. తురువోలులో హత్య● హత్యను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరణ ప్రయత్నం ● లోతైన దర్యాప్తుతో వెలుగులోకి వచ్చిన నిజం ● భార్య, ప్రియుడు, సహకరించిన వ్యక్తి అరెస్టు ● మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డీఎస్పీ శ్రావణి

(అనకాపల్లి : ప్రతినిధి మేజర్ న్యూస్)

అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం తురువోలు గ్రామంలో చోటుచేసుకున్న దారుణ హత్య కేసు సంచలనంగా మారింది. అక్రమ సంబంధం కొనసాగించేందుకు అడ్డుగా ఉన్న భర్తను భార్యనే హత్య చేయించిందని పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించి మృతుడి భార్యతో పాటు ఆమె ప్రియుడు,మరో వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.సోమవారం అనకాపల్లి డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శ్రావణి కేసు వివరాలను వెల్లడించారు.తురువోలు గ్రామానికి చెందిన దేగల చిన్న,కొండమ్మకు 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి 12 ఏళ్ల కుమారుడు ఉన్నాడు.జీవనోపాధి కోసం 2024లో చిన్న,కొండమ్మ వాకపల్లి గ్రామస్థులతో కలిసి తెనాలిలో కూలీ పనులకు వెళ్లారు. అక్కడ పని సమయంలో కొండమ్మకు మేస్త్రీ గణేశ్ తో పరిచయం ఏర్పడి, అది క్రమంగా వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ విషయం తెలిసిన భర్త చిన్న..భార్యను వెంటబెట్టుకుని స్వగ్రామానికి తిరిగి వచ్చాడు.అయితే, కొండమ్మ గణేశ్తో ఫోన్ ద్వారా సంబంధం కొనసాగించడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ నేపథ్యంలో భర్త అడ్డుగా మారుతున్నాడని భావించిన కొండమ్మ, అతడిని తొలగించాలనే ఉద్దేశంతో ప్రియుడు గణేశ్తో కలిసి హత్యకు పథకం



వేసింది. ఈ నెల 14న తెనాలి నుంచి గణేశ్, అతడి బంధువు శివకుమార్ చోడవరం వచ్చి, ద్విచక్ర వాహనంపై తురువోలు వస్తున్న చిన్నపై దాడి చేశారు. తలపై తీవ్రంగా కొట్టి హత్య చేసి, ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. అయితే అనుమానాస్పదంగా కనిపించిన ఘటనపై పోలీసులు లోతైన దర్యాప్తు చేపట్టగా, అసలు కుట్ర బయటపడింది. హత్యకు ప్రధాన కుట్రకర్త అయిన భార్య కొండమ్మ, ఆమె ప్రియుడు గణేశ్, హత్యకు సహకరించిన శివకుమార్?ను పోలీసులు అరెస్టు చేసినట్లు డీఎస్పీ శ్రావణి తెలిపారు.

## ఓటర్ హక్కులు, విధులు తెలియజేసే కరపత్రం విడుదల



**శృంగవరపుకోట, జనవరి 19, మేజర్‌న్యూస్:** జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్ హక్కులు, విధులు, బాధ్యతలు తెలియజేసే కరపత్రాన్ని ఏ ఈ ఆర్ ఓ మరియు తాసిల్దార్ శ్రీనివాసరావు, వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఆర్. త్రినాధ రావు చేతుల మీదుగా విడుదల చేయడం జరిగిందని ఓటరు అక్షరాస్యత వేదిక వ్యవస్థాపకుడు దొడ్డి సూర్యారావు సోమవారం తెలిపారు. వేదిక వ్యవస్థాపకులు డి సూర్యారావు మాట్లాడుతూ వేదిక జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈనెల 25 లోపు కళాశాలలో అవగాహన సదస్సులు, వ్యాచారచన పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించి జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున వారికి బహుమతులు ప్రముఖుల చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది రాజు, మురళి, వేదిక ప్రతినిధి కె వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లవలసలో పశు ఆరోగ్య శిబిరం




**భీమిలి, జనవరి 19, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు భీమునిపట్నం మండలం తాళ్లవలస గ్రామంలో ఎంపీటీసీ కోరాడ రమణ ఆధ్వర్యంలో పసు ఆరోగ్య శిబిరాలను ప్రారంభించారు. పశువుల గర్భధారణం మొదలు నుండి తీసుకోవలసిన వ్యాక్సిన్ మొదలగు జాగ్రత్తలు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఎం. చంద్రశేఖర్ అసిస్టెంట్ డైరెక్టర్ సునీల్ కుమార్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ....పశు ఆరోగ్య సంరక్షణలో భాగంగా వ్యాధి నిరోధక టీకాలను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు దేశంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం గేదెల సంఖ్యలో ఆరో స్థానం ఉండగా గొర్రెల, కోళ్ల సంఖ్య ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉందని అన్నారు అదేవిధంగా గుడ్లు ఉత్పత్తిలో మొదటి స్థానం మాంసం, పాల ఉత్పత్తిలో నాలుగు ఏడు స్థానాలలో ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు కనుక ప్రతి ఒక్కరూ మీరు పెంచుతున్న పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని తెలియజేశారు అనంతరం పశువులకు టీకాలతో పాటు మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్ ఎన్ లక్ష్మణరావు సిబ్బంది సురేష్ కుమార్, శివకృష్ణ, సింహాచలం, గురుమూర్తి, తాళ్లవలస తెదేపా సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్. నారాయణ మూర్తి రాజు గొలగాని రమణ, రామకృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మీ బిడ్డ పేరు జనన రిజిస్టర్ లో నమోదు చేయించుకోండి

- తుది గడువు ఈ నెల 21 మాత్రమే
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జనవరి 19, మేజర్‌న్యూస్:** మీ బిడ్డ యొక్క జననం జనన రిజిస్టర్ లో నమోదు అయి ఉండి, 15 సంవత్సరాలు దాటి మీ బిడ్డ పేరు జనన రిజిస్టర్ లో ఇప్పటికీ ఇంకా నమోదు చేయించుకోకుండా ఉంటే వెంటనే మీ బిడ్డ పేరు జనన రిజిస్టర్ లో నమోదు చేయించుకోవాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం ఒక ప్రకటనలో నగర ప్రజలకు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న తల్లిదండ్రులు తమ బిడ్డ పేరు జనన రిజిస్టర్ లో నమోదు చేసుకునేందుకు ఈ నెల 21 వరకు మాత్రమే గడువు ఉందని కమిషనర్ తెలిపారు. జీవీఎంసీ జనన రిజిస్టర్ లో మీ బిడ్డ యొక్క జననం రిజిస్టర్ అయి ఉండి, 15 సంవత్సరాలు దాటి మీ బిడ్డ యొక్క పేరు నమోదు చేయించుకోకుండా ఉంటే జీవీఎంసీ పరిధిలోని అన్ని జోనల్ కార్యాలయాలలోని జనన రిజిస్టర్ అధికారులను సంప్రదించి సంబంధిత పత్రాలతో మీ బిడ్డ పేరును గడువు లోపు నమోదు చేసుకునే సదవకాశాన్ని వినియోగించుకోవాలని, లేని యెడల పుట్టిన తేదీ నుండి 15 సంవత్సరములు దాటిన బిడ్డలకు ఈ నెల 22 నుండి బిడ్డ పేరు నమోదు చేసే అవకాశం లేదని కమీషనర్ తెలిపారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్





**విశాఖపట్నం, జనవరి 19, మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్య నిర్వహణలో ఆలసత్వం ప్రదర్శించరాదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రజా ఆరోగ్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జీవీఎంసీ పరిధిలోని 72, 73 వార్డులలో లోని పలు ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ ఆయా వార్డుల శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ కార్యదర్శులు , పారిశుద్ధ్య కార్మికుల హాజరు పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి అలసత్వం కనపరచరాదని అధికారులను, సానిటరీ ఇన్స్పెక్టర్లను, వార్డు శానిటరీ కార్యదర్శులను ఆదేశించారు. ప్రతిరోజు క్లాప్ వాహనాలు ఏ ఏ సమయాలలో ఎన్ని ట్రిప్పులు వేస్తున్నారని కార్యదర్శులను ఆరా తీశారు. క్లాప్ వాహనాలు నిర్ణీత సమయానికే విధుల్లో ఉండి ప్రతిరోజు మూడు ట్రిప్పులు తప్పనిసరిగా వేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు రోడ్లు,కాలువలు శుభ్రపరిచి ఆయా వ్యర్థాలను వెనువెంటనే డంపింగ్ యార్డ్ కు తరలించే ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్మికులను పిన్ పాయింట్ వారీగా సర్దుబాటు చేసి ఎక్కడా వ్యర్థాలు లేకుండా చూడాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ త్వరలో నగరమంతా జరుగనున్నందున నగరంలో ప్రతి ప్రాంతం పరిశుభ్రత కలిగి ఉండేలా ప్రజారోగ్య అధికారులు , వార్డు శానిటరీ కార్యదర్శులు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ పర్యటనలో సానిటరీ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్లు, వార్డ్ సానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గంటా ను కలిసిన బిగ్ బాస్ విజేత కళ్యాణ్



**విశాఖపట్నం, జనవరి 19, మేజర్‌న్యూస్:** భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ను బిగ్ బాస్ సీజన్ 9 విజేత కళ్యాణ్ పడాల ఎం.వి.పి. కాలనీలోని ఆయన నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సెలబ్రిటీ కాకుండా బిగ్ బాస్ విజేతగా నిలిచిన మొదటి కామనర్ గా కళ్యాణ్ విజయనగరం వాస్తవ్యుడు. షో లో తీవ్ర పోటీ ఎదుర్కొన్న కళ్యాణ్ బిగ్ బాస్ విజేతగా నిలవడం పట్ల గంటా ఆనందం వ్యక్తం చేశారు. శాలువాతో సత్కరించి అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.




# అనకాపల్లి జిల్లా

## ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేయాలి

**: జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 19, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో పక్కాగా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేయాలని ప్రజా రవాణాశాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఏపీఈపీడీసీఎల్ అధికారులను, పరీక్షా కేంద్రాలలో వేసవికాలం దృష్ట్యా పరిశుభ్రమైన తాగునీరు ఏర్పాటు చేయాలని జీవీఎంసీ, పంచాయతీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మందులు, ఓఆరచవతీతీచస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షను అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు దగ్గరలోని జెరాక్స్ సెంటర్లను పరీక్షల సమయంలో మూసివేయాలని, పరీక్షా పత్రాలకు, తనిఖీ బృందాలకు ఎస్కార్ట్, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు తెలిపారు. పరీక్షల నిర్వహణ తనిఖీ చేయుటలో సిట్టింగు, ఫ్లయింగు స్క్వాడ్లు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. పరీక్షల నిర్వహణ అనంతరం జవాబు పత్రాల బండిల్స్ సకాలంలో పంపించుటకు తపాలా శాఖ సిబ్బంది సహకరించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఆయా శాఖలకు కేటాయించిన పనులను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలని కోరారు. జిల్లా ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషను అధికారి ఎం. వినోద్ బాబు ఇంటర్మీడియెట్ పరీక్షల వివరాలు తెలియజేస్తూ 23.02.2026 నుండి 24.03.2026 వరకు ఉదయం 9.00 గంటల నుండి 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు, 24.02.2026 నుండి 23.03.2026 వరకు ఉదయం 9.00 గంటల నుండి 12.00 గంటల వరకు వరకు రెండవ సంవత్సరం విద్యార్థులకు వేర్వేరు రోజులలో పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. జిల్లాలో 34 సెంటర్లు ఏర్పాటుచేయడం జరిగిందని విద్యార్థులు పరీక్షా సమయానికి ఒక గంట ముందుగా చేరుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రాలలోనికి సెల్ ఫోనులు నిషేదమని, విద్యార్థులతో పాటు, సిబ్బంది ఎవరూ పరీక్షా కేంద్రంలోనికి తీసురాకూడదని తెలియజేశారు. పరీక్షల నిర్వహణ తనిఖీ చేయుటకు ఫ్లయింగ్ స్కాడలను, సిట్టింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఆరచవతీతీచ వై. సత్యనారాయణరావు, జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి ఎం హైమావతి, ఆర్.టి.సి. డిపోమేనేజరు వి ప్రవీణ , జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు. పోలీస్ డిపార్ట్మెంట్ మోహన్ రావు. పోస్టల్ డిపార్ట్మెంట్ కే వంశీకృష్ణ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ , జీవీఎంసీ డిపార్ట్మెంట్, ఫైర్ డిపార్ట్మెంట్ తదితర అధికారులు హాజరయ్యారు.

## విశాఖ ఉత్సవ్‌లో స్థానిక కళాకారులకు అవకాశాలివ్వండి

**: స్పీకర్ అయ్యన్న - జిల్లా కలెక్టర్‌కు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు లేఖ**



**నర్సీపట్నం, జనవరి 19, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక విశాఖ ఉత్సవ్' సంబరాల్లో స్థానిక కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ గారికి ఒక లేఖ రాశారు. విశాఖ ఉత్సవ్ జరగనుండటం పట్ల స్పీకర్ అయ్యన్న హర్షం వ్యక్తం చేస్తూ గతంలో జరిగిన ఉత్సవాల్లో స్థానిక కళాకారులను ప్రోత్సహిస్తూ జిల్లా యంత్రాంగం వారికి అవకాశాలు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆదివారం స్థానిక కళాకారులు తనను కలిసి ఉత్సవాల్లో తమ కళను ప్రదర్శించేందుకు అవకాశం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించినట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. వేలాది కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉందని, వారి కోరిక సమంజసమని స్పీకర్ అభిప్రాయపడ్డారు. ప్రధాన వేదిక వద్ద వీలుకాకపోయినా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ఇతర వేదికల వద్దనైనా స్థానిక కళాకారులకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని ఆయన సూచించారు. కళాకారులు ఇచ్చిన వినతిపత్రాన్ని పరిశీలించి గతంలో మాదిరిగానే వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు.

## కోడిపందాల శిబిరాలపై పోలీసుల ఉక్కుపాదం

**- 9 మంది అరెస్ట్, నగదు, కోడిపుంజుల స్వాధీనం**



**అనకాపల్లి, జనవరి 19, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు నిఘా తీవ్రం చేశారు. ఈ క్రమంలో మకవరపాలెం, నర్సీపట్నం రూరల్ పరిధిలో పోలీసులు నిర్వహించిన దాడుల్లో కోడిపందాల శిబిరాలను ధ్వంసం చేసి, పలువురిని అరెస్ట్ చేశారు. మకవరపాలెం మండల పరిధిలోని వజ్రగడ గ్రామంలో అక్రమంగా కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు, మకవరపాలెం ఎస్సై దామోదర్ నాయుడు తన సిబ్బందితో కలిసి మెరుపు దాడి నిర్వహించారు. పందెంలో పాల్గొన్న 06 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఘటనా స్థలం నుండి 13 కోడిపుంజులు, రూ.12,150/- నగదును సీజ్ చేశారు. నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రేవతమ్మ, ఎస్సై రాజారావు తమ సిబ్బందితో కలిసి తామరం గ్రామ శివారులో నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరంపై దాడి చేశారు. పందెమాడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 02 కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లాలో జూదం, కోడిపందాలు వంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా పండుగ సీజన్ ముగిసినా కొన్ని చోట్ల ఇంకా ఈ అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించడంపై పోలీసు శాఖ సీరియస్‌గా ఉందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు తిరిగినా లేదా అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నా వెంటనే డయల్ 100/112 కు గానీ, లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## లేబర్ అక్రమ రవాణా పై కఠిన చర్యలు

**: ఐదు వాహనాలు సీజ్**



**అచ్చుతాపురం, జనవరి 19, మేజర్‌న్యూస్:** రాంబిల్లి మండల పరిధిలో లేబర్‌ను అక్రమంగా రవాణా చేస్తున్న ఐదు వాహనాలను పోలీసులు సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు రాంబిల్లి ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. లేబర్ రవాణాకు అనుమతి లేని గూడ్స్ క్యారియర్ వాహనాలను వినియోగించడం చట్ట విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎవరైనా లేబర్ రవాణా కోసం గూడ్స్ క్యారియర్ వాహనాలను ఉపయోగిస్తే, సంబంధిత కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లేబర్ భద్రతను దృష్టిలో ఉంచుకొని, అన్ని నియమాలు పాటిస్తూ అనుమతితో కూడిన వాహనాల్లోనే రవాణా చేయాలని పోలీసులు సూచించారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం

**: కాపాడిన పోలీసులు**



**దేవరాపల్లి, జనవరి 19, మేజర్‌న్యూస్:** మండలంలోని రైవాడ జలాశయం స్పిల్వే గేట్ వద్ద జీనబాడు గ్రామానికి చెందిన ఓ మహిళ సోమవారం ఆత్మహత్యకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న దేవరాపల్లి ఎసచవతీతీచ వి. సత్యనారాయణ సిబ్బందితో హుటాహుటిన అక్కడికి చేరుకుని జాలర్ల సహాయంతో ఆమెను రక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. అక్క కొడుకు అసభ్యంగా దూషించడంతో మనస్తాపానికి గురై సూసైడ్ చేసుకోవడానికి జలాశయం వద్దకు వచ్చినట్లు ఆమె తెలిపారు.




## స్నేహితుల జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



**సీతానగరం జనవరి 19 మేజర్ న్యూస్ :** మండలంలోని రామవరం గ్రామానికి చెందిన దివంగతులైన పూర్వ విద్యార్థులు సాగర్, ఉపేంద్రల జ్ఞాపకార్థం వారి స్నేహితులు పాఠశాలలోని విద్యార్థు లకు నోటుబుక్కులు, పెన్నులు, అట్టలు పంపిణీ చేశారు. వారి జ్ఞాపకార్థం మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని వారి స్నేహితుల బృందం తెలిపింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ప్రసాదరావు, ఉపాధ్యాయులు వి.తవిటి నాయుడు మరియు పాఠశాల విద్యార్థులతో పాటు మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేష్**
**- పశు వైద్య శిభిరంను ప్రారంభించిన సర్పంచ్ మహేష్**
**- పాల్గొన్న సత్యన్నారాయణ మాస్టారు, బోను శివ**



**గరుగుబిల్లి, జనవరి 19, మేజర్ న్యూస్ :** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని మండల పరిధిలోని రావుపల్లి గ్రామ పంచా యతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు(మహేష్) అన్నారు.మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథక సౌజన్యంతో మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరమును సోమవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ ప్రారంభించారు.ఈసంద ర్భంగా జరిగిన సమావేశంలో సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరంలో పశువులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగ పడ తాయని సర్పంచ్ మహేష్ పేర్కొన్నారు.ఈమేరకు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో రైతులు తమ పశువులకు చికిత్సలు నిర్వ హించాలని కోరారు.ఉల్లిభద్ర పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఈనెల 31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఆయా గ్రామాలలో నిర్వహించ డం జరుగుతుందన్నారు.పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు బోను సత్యనారాయణ మాస్టారు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

**జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో వైద్య శిబిరాలు**
**పశు వైద్యాధికారులు డాక్టర్ ఎస్.సురేష్ కుమార్, డాక్టర్ అలజంగి స్రవంతిలు**



**గరుగుబిల్లి, జనవరి 19, మేజర్ న్యూస్ :** జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద ఈనెల 31వ తేదీ వరకు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పశు వులకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఉల్లిభద్ర పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, నాగూరు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ అలజంగి స్రవంతిలు తెలిపారు. ఈమేరకు సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను వినియోగించు కోవాలని కోరారు.ఉచిత పశు ఆరోగ్య శిబిరాల లో పశు వైద్య చికిత్సలతోపాటు గర్భకోశ వ్యాధులకు చికిత్స,వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీ, పశు వ్యాది నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ యాజ మాన్యంపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, డాక్టర్ అలజంగి స్రవంతిలు చెప్పారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి

**- సమస్య పునరావృతం కాకూడదు - జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి**



**పార్వతీపురం, జనవరి 19: మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, సమస్య పునరావృతం కాకూడదని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ంంంంంంప్రభాకర రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ మందిరంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలతతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పిజిఆర్ఎస్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు పిజిఆరచవతీతీచస్ ద్వారా అందజేసే ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట గడువులోగా పరిష్కారించాలని సూచించారు. దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్న శాఖల అధికారులు వ్యక్తిగతంగా దృష్టి పెట్టాలన్నారు. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే పిజిఆర్ఎస్ ప్రధాన లక్ష్యమని, అధికారులు తమ బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**పిజిఆర్ఎస్‌కు వచ్చిన దరఖాస్తుల్లో కొన్ని.. :** పార్వతీపురం పట్టణంలోని, బంగారమ్మకాలనీ నుండి మువ్వల నరసింగరావు, కోరాడ పవన్ కుమార్, రేవళ్ళ సాయి కుమార్, యేగిరెడ్డి సుభాషిణి, వెలగల లక్ష్మి, పోరాపు లలిత తదితరులు ఇంటి ముందు కాలువ నీరు, రోడ్డు మీదకు వస్తున్నదని, కాలువలు చిన్నవిగా ఉన్నందున వాటిని వెడల్పు చేయాలని కోరుతూ దరఖాస్తు చేశారు.ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం నుండి ఆరిక చంద్రశేఖర్, పారమ్మా కురుపాం మేజర్ పంచాయితీ అనుమతి లేకుండా సుమారు 88.34 ఎకరాలలో ఏర్పాటు చేసిన అక్రమ లేఅవుట్‌లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కు ధరఖాస్తు అందించారు.గుమ్మలక్ష్మీపురం మండలం, కితలంబ గ్రామం నుండి కె.నిరంజన్ సుమారు 20 పేద కుటుంబాలు నివాసిస్తున్నాయని, ఇప్పటికి సరైన విద్యుత్ సౌకర్యం లేదని,ఇళ్లకు కరెంట్ కనెక్షన్ ఇవ్వడానికి అవసరమైన విద్యుత్ స్తంబాలు, వైర్లు, ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని దరఖాస్తులో కోరారు. బలిజి పేట మండలం, నూకలవాడ నుండి సువ్వాడ లక్ష్మి తమ గ్రామానికి సంబందించి రేషన్ షాపులో రెగ్యులర్ రేషన్ డీలర్ లేరని, గతంలో మా తాత బెజ్జిపురం అప్పలనాయుడు సుమారు 20 సం"లు గా రేషన్ షాపు డీలర్ గా విధులు నిర్వహిస్తూ మరణించినారని కావున నాకు తాత్కాలిక డీలర్‌గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శంబర జాతర భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్‌పి



**మక్కువ, జనవరి 19 (మేజర్ న్యూస్) :** ఈ నెల 26,27,28 తేదీల్లో జరనున్న రాష్ట్ర గిరిజన జాతరైన శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో భద్రత ఏర్పాట్లను పార్వతీపురం ఏఎస్పీ మనీషా రెడ్డి వంగలపూడి సోమవారం నాడు పరిశీలించారు. ఈ ఏడాది శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరకు అధిక సంఖ్యలో మహిళలు వచ్చే అవకాశాలు ఉన్నందున భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టే చర్యల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను ఆమె సాలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ , మక్కువ ఎం వెంకటరమణతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాతరలో ఏ ఒక్క భక్తునికి ఇబ్బంది కలగకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టేందుకు పోలీస్ శాఖ వ్యూహ రచన చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా వనం గుడి వద్ద భక్తులు అమ్మవారిని దర్శించుకునే క్యూలైన్ ప్రదేశాన్ని పరిశీలించారు. అలాగే చదురు వద్ద అమ్మవారిని దర్శించుకునేందుకు ఏర్పాటు చేసిన క్యూలైన్లు పరిశీలించి తగు సూచనలు చేశారు. భక్తులతో పోలీస్ సిబ్బంది మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. మక్కువ, చెముడు, ఎస్. పెద్ద వలస, సాలూరు నుండి వచ్చే వివిధ వాహనాలు నిలుపుదల చేయకుండా పార్కింగ్ ప్రదేశాలను ఆమె పరిశీలించారు.

శంబర గ్రామానికి వచ్చే రహదారుల్లో జంగిల్ క్లియరెన్స్ త్వరిగతిన చేపట్టేలా ఆర్ అండ్ బి శాఖ అధికారులకు సూచనలు చేయాలని దేవాదాయ శాఖ సిబ్బందిని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా తగు ప్రణాళికలు రూపొందించాలని ఆమె సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ వెంట ట్రస్ట్ బోర్డు చైర్మన్ నై దాన. తిరుపతిరావు, సాలూరు రూరల్ సీఐ పి రామకృష్ణ, మక్కువ ఎస్ఐ ఎం.వెంకటరమణ, ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.





# భైరిపురం మేలుకొలుపు బృందానికి ఘన సన్మానం



**మెరకముడిదాం, జనవరి 19 (మేజర్ న్యూస్) :** ఆధ్యాత్మిక చైతన్యం పొందడం కోసం, దేవునిపై భక్తిని చాటుకునే విధంగా గ్రామంలో కొద్ది మంది మేలుకొలుపు బృందంగా ఏర్పడి పక్క గ్రామాలకు వేకువ జామున వెళ్లి జనాలను మేలు కొలుపి దేవుని ఆశీస్సులు వారికి అందజేస్తారు. వీరు తెల్లవారుజామున ఒక నెల రోజుల పాటు కఠిన దీక్షతో ప్రతి ఇంటికి తెల్లవారు జామున వారిని మేల్కొలిపి వారి నుండి కానుకులను సేకరిస్తారు. ఇలా సేకరించిన కానుకలను, బియ్యమును చివరలో గ్రామంలో అన్నదానం కోసం ఉపయోగించి దేవునిపై తమకున్న భక్తి, ప్రవత్తులను చాటుకుంటారు. భైరిపురం గ్రామంలో ప్రతీ ఏడాది మేలుకొలుపు బృందం ఈ కార్యక్రమాల్లో పాల్గొంటుంది. ఈ ఏడాది కూడా మేలుకోలుపు బృందం తాము సేకరించిన కానుకలను, బియ్యాన్ని పోగు చేసి గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరి సేవా భావానికి మెచ్చి భైరిపురం యూత్ సభ్యులు, పెద్దలు, మాజీ సర్పంచ్ ధనుంజయ్, నరసింహ మూర్తి, మంత్రి. సీతం నాయుడు, వినోద్, ఎరుకునాయుడు మాస్టారు, కెంగువ పరిసిరాజు, తాడ్డి సునీల్, మంత్రి శ్రీను, మంత్రి. రవి తదితరులు మేలుకొలుపు బృందానికి సన్మానం చేశారు.

# మావూరి కోసం సంక్రాంతి ముగ్గుల పోటీ

## - బహుమతులు ప్రదానం చేసిన ఎస్సై లోకేష్ కుమార్



**మెరకముడిదాం జనవరి 19 మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండగ సందర్భంగా గర్భాం గ్రామం లో "మా ఊరి కోసం ముగ్గుల పోటీ " కాన్సెప్ట్‌తో గర్భాం గ్రామ శివాలయం కమిటీ అయిన వాట్సాప్ గ్రూప్ మా ఊరు కోసం సభ్యులు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఆడపిల్లల్లో ఉండే ప్రతిభను వెలికి తీయడం తో పాటు సాంస్కృతిక సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ పోటీలు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీలో గెలుపొందిన విజేతలు మరడాన వెంకటలక్ష్మి , మాచర్ల నాగలలిత, మాచర్ల లోకేశ్వరి లకు బుదరావలస సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించిన కమిటీ సభ్యులును ఎస్సై అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న యువతకు ఎల్ల వేళలా తన యొక్క సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గర్భాం కోనేరు చెరువు పరిసర ప్రాంతంలో మద్యం సేవించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పల్లేడ. నారాయణ మరియు అప్పలనరసమ్మ దంపతుల జ్ఞాపకార్ధం వారి కుమారులు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దన్నాన. అప్పలనాయుడు మాస్టారు, పల్లేడ. స్వామినాయుడు, సిరియాల ఉమామహేశ్వరరావు, లాబాన శ్రీను, తాడ్డి. రాజేష్, కలివరపు. గోపినాథ్, వలిరెడ్డి కిరణ్, పల్లేడ నాగరాజు, మారడాన నారాయణ రావు, మరియు విఐపి బ్యాచ్ యూత్ పాల్గొన్నారు.

# జాతి స్థాయి పత్రికలో "దానా" మాస్టారి కార్టూను







**రామభద్రపురం మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి రచయిత కార్టూనిస్ట్ కిలపర్తి దాలినాయుడు(దానా) కార్టూన్లు, ఒకటి జాతీయస్థాయి ప్రముఖ మ్యాగజైన్ "కార్టూన్ వాచ్"ఈ నెల మాస పత్రికలో ప్రచురితమైనదని, అలాగే సూళ్లూరుపేటలో జరిగిన ఫ్లెమింగో ఉత్సవాలలో కార్టూన్ ప్రదర్శనకు ఒక కార్టూన్ ఎంపికై ప్రదర్శింపబడిందని ఆయన తెలిపారు. పర్యావరణపరంగా మానవ తప్పిదాల వలన ప్రకృతిలో కాలుష్యం పెరుగుతుందని, దానికి చెట్లు పెంచడం అవసరమని తెలియజెప్పే కార్టూన్ "కార్టూన్ వాచ్"లో ప్రచురితమైంది. అలాగే వలస పక్షులు రాక తగ్గుతుందని, వచ్చిన వాటికి స్థానికంగా రక్షణ తగ్గుతుందని పర్యావరణ రక్షణలో భాగంగా వలస పక్షులను రక్షించుకోవాలని అందుకు మానవ తప్పిదం కారణం కాకూడదని తెలిపే కార్టూన్ సూళ్లూరుపేటలో ప్రభుత్వ ఫ్లెమింగ్ ఉత్సవాల లో భాగంగా ప్రదర్శన అయిందని కార్టూన్ల సంఘం"ఆకసం"తరపున కార్టూనిస్ట్" దొర శ్రీ"ఈ కార్టూన్లు ప్రదర్శనకు బాధ్యత వహించారు అని "దానా" గారు అన్నారు. తనతో పాటు ఉత్తరాంధ్ర కార్టూన్స్ అసోసియేషన్ వారి కార్టూన్లు కూడా ఈ ప్రదర్శనకి ఎంపిక కాబడ్డాయని ఆయన తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి గోపాలనాయుడు తో పాటు ఉపాధ్యాయులు,పలువురు కవులు ,రచయితలు, అభిమానులు "దానా" మాస్టర్ను అభినందించారు.

# విజేతలకు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు

**పూసపాటిరేగ, జనవరి 19, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి సీనియర్ బాలికల కబడ్డీ పోటీల్లో రిలీవలసకు చెందిన బాలికలు సత్తా చాటి విద్యార్థులుగా నిలిచిన వారిని రిలీవలస జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలివాడ శంకర్రావు, ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి సోమవారం అభినందించారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఈనెల 4 నుంచి 6వ తేదీ వరకు పశ్చిమగోదావరి జిల్లా వీరవసరంలో జరిగాయి. ఈ పోటీలకు జిల్లా తరఫున రిలీవలస జడ్పి ఉన్నత పాఠశాల చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని చుక్క సునీత, ఎనిమిదవ తరగతి చెందిన ఇజ్రోతు హరిణి విజయనగరం జిల్లాజట్టు తరుపున కబాడీ పోటీల్లో రసవత్తరంగా ఆడి జట్టు విజయానికి తోడ్పాటును అందించారు. ఈ సందర్భంగా జట్టు విజయానికి కారుకులైన హరిణి, సునీతులను ప్రధానోపాధ్యాయులు శంకర్రావు తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.



### ఉచిత పశు వైద్య శిబిరాలను

# పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### మండల పశు వైద్య శాఖ అధికారి ఈశ్వర శ్రీనివాస్ వెల్లడి



**పూసపాటిరేగ, జనవరి 19, మేజర్ న్యూస్ :** మండలంలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి ఈశ్వర శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తొలి పశు వైద్య శిబిరాన్ని వెంపడంలో లాంచినింగా మండల పశు వైద్యాధికారి ఈశ్వర శ్రీనివాస్ సిబ్బందితో కలిసి సోమవారం ప్రారంభించారు ఈ శిబిరానికి అధిక సంఖ్యలో పశువుల రాగా వాటికి ఆరోగ్య పరీక్షలను నిర్వహించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు . ఈ శిబిరంలో.... పశువైద్య చికిత్సలు:155 గర్భకోశవ్యాధుల చికిత్సలు:27 నట్టల నివారణ మందుల పంపిణీ:195 పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు:15 శాస్త్రీయ యాజమాన్యంపై పాడి రైతులకు అవగాహన కల్పించుట వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని మండల పశు వైద్యాధికారి ఈశ్వర శ్రీనివాస పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస రావు, సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

# నేడు ప్రజాదర్బార్‌లో పాల్గొననున్న మంత్రి సంధ్యారాణి



**పార్వతీపురం, జనవరి 19, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి నేడు పార్వతీపురం పట్టణంలో జరుగునున్న ప్రజాదర్బార్లో పాల్గొననున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని అనంతరం విశాఖపట్నంలో జరిగే అరకు మరియు విశాఖ ఉత్సవ్ సమావేశంలో పాల్గొంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కు హాజరు కాగూరు అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి నిర్ణీత సమయంలో హాజరుకావాలని వారు ఆ ప్రకటనలో కోరారు. అలాగే అధికారులుకూడా పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఈ సందర్భంగా ఆప్రకటనలో పేర్కొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**పాలకొండ, జనవరి 19, మేజర్ న్యూస్ :** పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2015 వ సంవత్సరం నాటి విద్యార్థులు విద్యార్థుల తో పాటు పలువురు ఉపాధ్యాయుల ఆత్మీయ కలయిక ఎంతో ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఆనాటి విద్యార్థులు ప్రస్తుతం వివిధ ప్రాంతాలలో స్థిరపడగా, 2026 వ సంవత్సరం సంక్రాంతి వేడుక వీరందరినీ ఒకటి చేయటం విశేషం. సంక్రాంతి సెలవులకు పాలకొండ పట్టణానికి చేరుకున్న పూర్వ విద్యార్థులతో పాటు స్థానికంగా ఉన్న ఆనాటి ఉపాధ్యాయులు అందరూ కలిసి ఉన్నత పాఠశాలలో ఆత్మీయ కలయికను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఎంతో ఆప్యాయంగా పలకరించుకొని ఎవరెవరు ఏఏ స్థాయిలలో ఎక్కడెక్కడ స్థిరపడిందీ.. తెలుసుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఎంతో ఉత్సాహంతో గడిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమగురువులకు పూల మొక్కలను అందజేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గంట. సుబ్రహ్మణ్యంతో పాటు, సంపాద. అమ్మారావు వి.గోవిందరావు, టి.గౌరమ్మ, వి.కృష్ణమోహన్, డి.శంకరరావు, కె.వెంకటరమణ,ఎల్.శంకరరావు, జి.రమేష్ బాబు,తదితర ఉపాధ్యాయులుకూడా పాల్గొన్నారు.

## గడిగడ్డ కాలువలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను, మట్టిని తొలగిస్తున్న గరికవలస రైతులు



**గుర్ల, జనవరి19 (మేజర్ న్యూస్) :** గడిగడ్డ రిజర్వాయర్ నుంచి నీటిని గరిక వలసకు తీసుకెళ్ళేందుకు పంట కాలువలను సుమారు 100 మంది రైతులు స్వచ్ఛందంగా వచ్చి బాగు బాగు చేసుకోవడానికి నడుం బిగించారు.ఎవరో వస్తారు ఏదో చేస్తారని వేచి ఉండకుండా తమ పంట పొలాలకు నీరు తీసుకెళ్లేందుకు గడిగడ్డ రిజర్వాయర్ ప్రధాన కాలువను తమ గ్రామం నుంచి రిజర్వాయర్ వరకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దొంకలను తుప్పలను తొలగించారు. ఈ కార్యక్రమానికి మాజీ గడిగడ్డ రిజర్వాయర్ అధ్యక్షులు బెల్లాన జగన్నాథం బెల్లాన వెంకటరమణ గ్రామ లీడర్ సంచాన లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులంతా తమ పొలాలు వరి పంట మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పంట పొలాలకు సాగునీరును తీసుకెళ్ళేందుకు కాలువలు పేరుకుపోయిన పిచ్చి మొక్కలు మట్టిని పెద్దపెద్ద చెట్లను తొలగించడానికి రైతులంతా స్వచ్ఛందంగా నడుం బిగించి శ్రమదానం తరహాలో కాలువలను శుభ్రం చేసి నీటిని తమ చెరువుల్లో నింపేందుకు తమ పంట పొలాలు పండేందుకు కృషి చేస్తున్నట్లు మాజీ అధ్యక్షులు బెల్లాన జగన్నాథం అన్నారు.

## బేరి బలరాం స్వామి, బొత్స వెంకటరమణ మృతి పట్ల సంతాపం తెలిపిన వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు చిన్న శ్రీను



**బొబ్బిలి, జనవరి 19, మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజవర్గానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ ముఖ్య నేతల కుటుంబాలలో జరిగిన మరణాలపై విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు, జిల్లా జడ్పీ చైర్మన్, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) మరియు బొబ్బిలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శంభంగి చిన్న అప్పల నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల స్వగృహాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే బేరి బలరాం స్వామికి నివాళులు: విజయనగరం జిల్లా సోషల్ మీడియా సెక్రెటరీ శ్రీ బేరి బుజ్జి ప్రసాద్ (పండు) తండ్రి, రిటైర్డ్ ఎలక్ట్రికల్ లైన్మెన్ బేరి బలరాం స్వామి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మజ్జి శ్రీనివాసరావు బొబ్బిలిలోని వారి స్వగృహానికి వెళ్లి, బలరాం స్వామి గారి చిత్రపటం వద్ద నివాళులర్పించి, బుజ్జి ప్రసాద్ మరియు కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం 9వ వార్డు కౌన్సిలర్ బొత్స రవణమ్మ భర్త బొత్స వెంకటరమణ కూడా ఇటీవల మృతి చెందారు. శ్రీనివాసరావు వారి ఇంటికి వెళ్లి రవణమ్మ మరియు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పార్టీకి విధేయంగా పనిచేసే కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, మృతుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో వారికి ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శంభంగి వేణు, బొబ్బిలి మాజీ మున్సిపాల్ చైర్మన్ మురళీకృష్ణ, ఇంటి గోపాలరావు, కౌన్సిలర్లు బాబు, ఉమా, సత్యనారాయణ, రమేష్, రామారావు, దామోదర్, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటి చెత్త సేకరణ ఓకే.. కాలువలో పూడికలు తీత ఎక్కడ?



**బొబ్బిలి, జనవరి 19: మేజర్ న్యూస్ :** మున్సిపల్ పరిధిలోని ఇంటింటి కి చెత్త సేకరణ చేస్తున్నార సరే ! కాలువలో పూడికలు తీయడం లో మాత్రం విఫలం అయ్యారని చెప్పవచ్చు. ఈ మేరకు కమిషనర్ ఎల్.రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా సోమవారం శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో 30 వార్డుల ప్రజలు నివసిస్తున్నటువంటి ఇందిరమ్మ కాలనీ, ఐటిఐ కాలనీ మరియు ప్రేమ్ నగర్ కాలనీలలో పర్యటించారు. అనంతరం కమిషనర్ వార్డు ప్రజలతో మమేకమై ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు వస్తున్నది లేనిది, ఇంటింటి చెత్త సేకరణ చేస్తున్నది లేనిది అడిగి తెలుసు కున్నారు. ఖాళీ స్థలములో చెత్తలు పేరుకుపోయి ఉన్నట్టు గుర్తించి 24 గంటల్లో తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ కి ఆదేశించారు. ప్రస్తుతం కాలనీకి శివారు ప్రాంతాలలో ఉన్న చెత్తలను వెంటనే తొలగించాలని లేనిచో సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోబడ తాయ ని తీవ్రంగా హెచ్చరించారు. చెత్తలను తొలగించిన తదుపరి నుండి ప్రతిరోజు మున్సిపల్ వాహనం ఆ ప్రాంతానికి వెళ్లి చెత్తలను క్లియర్ చేయించే విధంగా చర్యలు తీసుకో వాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు.

**అంతా తూతూమంత్రంగా కమిషనర్ వార్డు పర్యటన : పెదవి విరుస్తున్న పట్టణ ప్రజలు:**

మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి ప్రతి రోజూ వార్డు పర్యటన చేస్తున్నప్పటికీ సమస్యలు అలాగే ఉంటున్నాయని ప్రజలు పెదవి విరుస్తు న్నారు. దీనికి కారణం వార్డు పర్యటన లో కమిషనర్ వార్డు లో నెలకొన్న సమస్యల ను పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించిన ఆ సమస్యలు అలాగే ఉంటున్నాయని ప్రజలు నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాగే సిబ్బంది పై పర్యవేక్షణ లోపం అధికంగా ఉంటుందని తెలిసింది. గతంలో మంచినీటి కుళాయిలు ఎప్పుడు ఇస్తారో టైం ప్రకారం ఇచ్చేవారు. నేడు ఎప్పుడూ ఇస్తారో, ఎన్ని గంటలకు ఇస్తారో తెలియదు. అలాగే కాలువలో పూడికలు తీసేస్తున్నారో లేదో పర్యవేక్షణ లేదు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ సిబ్బంది పనితీరు ఎలా ఉందో పరిశీలించాలని పలువురు కోరుతున్నారు.

# రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

## – బీజేపీ మండల అధ్యక్షురాలు మూడడ్ల ఆదిలక్ష్మీ డిమాండ్



**రామభద్రపురం, జనవరి 19 (మేజర్ న్యూస్) :** మండలంలో రెవెన్యూ సమస్యలు చాలా ఎక్కువ ఉన్నాయని బీజేపీ మండల అధ్యక్షురాలు మూడడ్ల ఆదిలక్ష్మి తెలిపారు. ఈ మేరకు సోమవారం డిప్యూటీ తహసీల్దార్ గిరిధర్కు వినతిపత్రం అందించారు. ఈ రెవెన్యూ సమస్యల కారణంగా రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీసర్వే కారణంగా ఈ సమస్యలన్నీ ఉత్పన్నమయ్యాయని, మండలంలోని కొట్టక్కి, కోటశిర్లాం, ఆరికతోట తదితర గ్రామాలకు చెందిన రైతులు నిత్యం తహసీల్దార్ కార్యాలయానికి ఈ సమస్యలు పరిష్కరించాలని తిరుగుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి మండలంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఈ సమస్యలు పరిష్కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# జీవన నైపుణ్యాలపై స్పష్టమైన అవగాహన ఉండాలి



**పార్వతీపురం, జనవరి 19 (మేజర్ న్యూస్) :** విద్యార్థులకు భద్రతతోపాటు జీవన నైపుణ్యాల పైకూడా స్పష్టమైనఅవగాహన ఉండాల్సిన అవసరం ఉందని స్థానిక ఏఎసచవతీతీచ లంకశ్రీనివాసరావు అన్నారు.సోమవారం స్థానిక ప్రభుత్వబాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన శక్తి యాప్ అవగాహన సదస్సులో ఆయనపాల్గొని,విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ముఖ్యంగా విద్యార్థులు దురలవాట్లకు దూరంగాఉంటూ మంచిఅలవాట్లు సత్ప్రవర్తనవంటి విధానాలను అనుసరించాలని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులలోఉండే లక్షణాలనుబట్టి సమాజంలో వ్యక్తుల ప్రవర్తనఉంటుందని ఇటువంటి పరిస్థితుల్లో సమాజంలో మార్పు తీసుకువచ్చే అందరికీఆమోద యోగ్యమైన నవసమాజాన్ని నిర్మించేందుకు విద్యార్థులకు కంకణం కట్టుకోవాలన్నారు.అలాగే బాలికలు, యువతులు ఆపదసమయాలలో తమను తాము రక్షించుకునేందుకు అవసరమైన మెలకువలనుకూడా తెలుసుకోవాలన్నారు.మహిళలకు రక్షణకవచంగా ఉండే విధంగా ప్రభుత్వ రూపొందించిన శక్తి యాప్ను ప్రతిఒక్కరూ తమసెల్ లో డౌన్లోడ్ చేసుకొని వినియోగించుకునే పద్ధతులను తెలుసుకోవాలన్నారు. అనంతరం ఆయనతోపాటు శక్తి టీంసభ్యులు విద్యార్థులకు శక్తియాప్ వినియోగించుకునే విధానాలను డౌన్లోడ్ చేసుకునేపద్ధతిని చూపించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మహిళా కానిస్టేబుళ్లు పద్మ,నిర్మల,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమ పశువుల రవాణాను నిరోధించండి : కాంగ్రెస్ నేతలు



**పార్వతీపురం, జనవరి 19 (మేజర్ న్యూస్) :** ఇటీవల కాలంలో పార్వతీపురం మన్యం జిల్లానుండి అక్రమంగాపశువులను రవాణాచేసే,ముఠాల జోరు ఎక్కువైందని,అధికారులు వెంటనే కల్పించుకొని,పశు వుల అక్రమరవాణాను నిరోధించాలని జిల్లాకాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు వి.దాలి నాయుడు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డికి ఒక వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలోని పార్వతీపురం అడ్డాపు సేల పరశురాంపురం గుమ్మడ తదితర ప్రాంతాల నుండి పశువులను కొందరు అక్రమంగా రవాణా చేస్తున్నారని ఈ పశువులను తమిళనాడు కర్ణాటక తెలంగాణ తదితర రాష్ట్రాలకు తరలించి కమేల వ్యాపారులకు సహకరిస్తున్నారని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. పశువుల రవాణాలో కనీసం అనుసరించాల్సిన నిబంధనలు కూడా వారు పాటించటం లేదని వారు పేర్కొంటూ గతంలో ఒక్క గురువారం నాడు మాత్రమే ఈ రవాణా జరిగేదని ప్రస్తుతం ప్రతిరోజు రవాణా జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. అక్రమ రవాణా దారులపై చర్యలు చేపట్టకపోతే జిల్లాలో పశు సంపద నశించిపోయే ప్రమాదం ఏర్పడిందని కూడా వారు ఆవేదన వెలుబుచ్చారు. ఈ రవాణాలో జంతు హింస నివారణ చట్టం 1960 భారత జంతు సంరక్షణ బోర్డు వన్యప్రాన్ సంరక్షణ చట్టం 1972ను ఈ అక్రమ రవాణా దారులు నామమాత్రమైన అనుసరించడం లేదని వెంటనే అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు చేపట్టే పశుసంపదన కాపాడాలని వారు కోరారు.

# పాడి పరిశ్రమతోనే ఆర్థిక పుష్టి

**- ఫ్యామిలీ ముస్తాబు'తోనే ఆరోగ్యం**
**- జిల్లాలో పశువుల సంఖ్యను రెండింతలు చేయడమే లక్ష్యం**
**- జిల్లా కలెక్టర్ డా ఎన్.ప్రభాకర రెడ్డి**



**పార్వతీపురం, జనవరి 19: మేజర్ న్యూస్ :** గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే ప్రతి ఇంట్లో పాడి పశువు ఉండాలని, పాలను కేవలం విక్రయానికే కాకుండా పోషకాహారంగా కూడా ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి పిలుపునిచ్చారు. పార్వతీపురం మండలం హెచ్. కారాడవలసలో సోమవారం నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరైయారు. జిల్లాలో జనవరి



19వ తేదీ నుండి 31వ తేది వరకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.కార్యక్రమం లో గ్రామప్రజలు జిల్లా కలెక్టర్ కి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య పరిశుభ్రతపై ప్రసంగించారు.?పశువుల సంఖ్యను పెంచుకోవడం ద్వారా కుటుంబ ఆదాయాన్ని మెరుగుపరుచుకోవచ్చని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. “ఒక ఆవును మేపినా, నాలుగు ఆవులను మేపినా పట్టే సమయం ఒక్కటే. కాబట్టి మన కెపాసిటీకి తగ్గట్టుగా పశువుల సంఖ్యను పెంచుకోవాలి. పాలను అమ్మడం ద్వారా వచ్చే ఆదాయం మన ఇంటి ఖర్చులకు సరిపోవాలి. ఇతర పనుల ద్వారా వచ్చే సంపాదన పొదుపుగా మిగలాలి” అని వివరించారు. కొత్తగా పశువులను కొనుగోలు చేసే వారికి ఱ=ఱూ మరియు మహిళా సంఘాల ద్వారా లోన్లు అందిస్తామని, జిల్లాలో త్వరలోనే మహిళా సంఘాల ద్వారా ప్రత్యేక డైరీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.?ఉత్తర భారతదేశంలోని రాష్ట్రాల తరహాలో మన దగ్గర కూడా పన్నీర్ వాడకం పెరగాలని వారు సూచించారు. పన్నీర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు అవసరమైన ప్రోటీన్లను అందిస్తుందని తెలిపారు. పండుగలకే కాకుండా రోజువారీ ఆహారంలో పన్నీర్ భాగం కావాలని కోరారు. గ్రామస్థుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేపట్టిన ‘ఫ్యామిలీ ముస్తాబు’ మరియు ‘గ్రామ ముస్తాబు’ కార్యక్రమాలపై అవగాహన, పశువులకే కాకుండా మనుషులకు కూడా కడుపులో పురుగులు చేరుతాయని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా డీవార్మింగ్ టాబ్లెట్లు వేసుకోవాలని సూచించారు. చేతి గోర్లలో మురికి లేకుండా చూసుకోవాలని, భోజనానికి ముందు చేతులను సోపుతో శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు.

అలాగే ప్రతి శుక్రవారం గ్రామంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని పేర్కొన్నారు. గ్రామాన్ని అందంగా, ఆరోగ్యంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని, ఎవరైనా బహిరంగ మలవిసర్జన చేస్తే పంచాయతీ తరపున కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే అటువంటి వారికి ఫైన్ విధించడం లేదా గ్రామ బహిష్కరణ వంటి నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏ ఒక్కరు తప్పు చేసినా ఊరంతటికీ నష్టం అని వారు హెచ్చరించారు.కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ వారికి ఘనంగా సత్కరించారు.?ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య అధికారి డా. శివ్వాల మన్మధ రావు, డిఆర్డిఎ పిడి సుధారాణి, పశు వైద్యాధికారి డా ఎం జయకిరణ్, ఆరోగ్య కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ప్రజల ముంగిటకే కలెక్టర్

**- త్వరితగతిన వినతుల పరిష్కారానికి ఆదేశం - జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి**



**పార్వతీపురం, జనవరి 19 : మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రజల ముంగిటకే కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 15 మంది అర్జీదారుల నుంచి క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పట్టణం లోని పలు వార్డుల నుండి వచ్చిన డ్రైనేజీ, మంచినీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల పట్టాలకు సంబంధించిన దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని స్పష్టం చేశారు. వినతుల స్వీకరణలో రికార్డులను తనిఖీ చేసిన ఆయన ప్రజలు పదేపదే ఒకే సమస్యపై వినతులు ఇవ్వాల్సిన అవసరం రాకూడదని, క్షేత్రస్థాయిలో సమస్య తీవ్రతను బట్టి అధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. పనుల్లో జాప్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

**కొన్ని వినతుల వివరాలు :** పార్వతీపురం కొత్త వలసకు చెందిన బోనం దుర్గాప్రసాద్ అర్జీని అందిస్తూ కొత్తవలసలో డ్రైనేజ్ నిర్మాణం చేపట్టవలసిందిగా కోరారు. పార్వతీపురం కొత్తవీధికి చెందిన కొత్తపల్లి యోగేశ్వరి తనకు రేషన్ కార్డును మంజూరుచేయాలని కోరారు.పార్వతీపురం ముద్దాల వారి వీధికి చెందిన పాకల సన్యాసిరావు తమ వీధిలో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేసారు. పార్వతీపురం కొత్తవలస రాజీవ్ కోలనికి చెందిన ఓలేటి ప్రవీణ్ ఇంటి పన్ను అసైన్మెంట్ కు సంబంధించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.పార్వతీపురం జగన్నాధపురం పాత్రుడి వీధి నుంచి ఆర్.వి.ప్రసాద్ రావు పాత్రుడి కోనేరు అభివృద్ధి చేసి వాకింగ్ పార్క్, కళ్యాణ మండపం నిర్మించాలని కోరుతూ దరఖాస్తు అందజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బోనెల గౌరీశ్వరి, కమిషనర్ డా. డి.పావని, డిఆర్డిఎ ప్రాజెక్ట్ అధికారి ఎం.సుధారాణి, మునిసిపల్ కార్యాలయ వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

# శక్తి యాప్ అవగాహన కార్యక్రమం : యస్ఐ వెలమల ప్రసాదరావు



**రామభద్రాపురంమేజర్ న్యూస్ :** మహిళల భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టినది యస్ ఐ.వి ప్రసాదరావు. అన్నారు శక్తి యాప్పై పై మండలంలో కేంద్రం లో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలోప్రత్యేకంగా శక్తి యాప్ ఉపయోగాలు, అత్యవసర సమయంలో యాప్ ద్వారా వెంటనే పోలీస్ సహాయం పొందే విధానం, లైవ్ లోకేషన్ షేర్ చేయడం వంటి అంశాలను మహిళలకు వివరించారు. మహిళలు మరియు యువతులు శక్తి యాప్‌ను తమ మొబైల్ ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకుని, ముందుగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రమాద పరిస్థితుల్లో ఒక్క క్లిక్‌తో పోలీస్ శాఖకు సమాచారం చేరేలా ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని, శక్తి యాప్‌ను తమ ఫోన్లలో ఇన్‌స్టాల్ చేసుకొని ప్రాక్టికల్‌గా ఉపయోగించడం నేర్చుకున్నారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్ఐ వి.ప్రసాదరావు భరోసా ఇచ్చారు.

**జనవరి 18వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఉపాధి హామీ పథకంపై**

# ఇంటింటి ప్రచార కార్యక్రమం జయప్రదం చేయండి



**సీతానగరం జనవరి 19 మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, పని హక్కును కాపాడాలని కొత్త విబి రామ్ జీ కార్మిక చట్టంతో రాష్ట్రాలకు భారం.. మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు ఇంటింటి ఉపాధి క్యాంపియన్ జరపాలని కోరుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఇంటింటికి ఉపాధి క్యాంపెయింగ్‌కి సంబంధించిన గోడపత్రికలు విడుద చేయడం జరిగింది, ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావుమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సిపిఎం పార్టీ పోరాటపలితంగా 2005 వసంవత్సరంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రారంభించడం జరిగిందని, ఈరోజు కేంద్ర ప్రభుత్వంలో ప్రధానమంత్రి గారు 2025వ సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దు చేసి విబిజి రాంజీ స్కీమ్ తేవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు, నష్టం జరిగే పరిస్థితి ఉందని,, దీనివల్ల పని హక్కు కోల్పోతున్నారని ఈ పథకం అమల వల్ల వ్యవసాయ కార్మికులకు పని గ్యారంటీ లేదని ఈ చట్టం వల్ల కార్పొరేట్లకు లాభం వ్యవసాయ కూలీలకు నష్టం జరిగే పరిస్థితి ఉందని కార్పొరేట్ వర్గాలు సౌక శ్రమ కోసం వేతనాలు తగ్గింపు కోసం లేబర్ కోడ్‌లను తెచ్చారని,గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దు చేయడం జరిగిందని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ పథకమును నిర్వీరం చేస్తూ వస్తున్నారని 2021లో ఈ పథకానికి సంబంధించి లక్ష 11 వేలు కోట్ల రూపాయలు కేటాయించగా ,,2024 సంవత్సరంలో 2025వ సంవత్సరంలో కేవలం 86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని, ఇలాంటి సందర్భంలో పేదలకు ఉపయోగపడే ఈ పథకానికి నిధులు కేటాయించలేదని కానీ కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు,, మాత్రం లక్షల కోట్ల రూపాయలు సబ్సిడీ రూపంలో అప్పగిస్తున్నారని, పేదలకు వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని 2005 వసంవత్సరంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేంద్రం 90 శాతం నిధులు ఇస్తే రాష్ట్రాలు పది శాతం నిధులు భరించే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో కేంద్రం కొత్త చట్టాన్ని తెచ్చిన తర్వాత కేంద్రం 60% రాష్ట్రం 40% నిధులు భరించవలసిన పరిస్థితి వస్తుందని ఇలాంటి సందర్భంలో ఇప్పటికే అప్పుల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి నిధులు కేటాయించ లేవు అంతేకాక రాష్ట్రాలు ఖర్చు పెట్టాక కేంద్రం నిధులు ఇస్తాదని ఆ విధంగా ఈ పథకాన్ని క్రమేపి ఎత్తివేసే దురుద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తెచ్చిందని కాబట్టి ఇటువంటి పథకాన్ని, మన రాష్ట్ర ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీలు ఆమోదించటం సిగ్గుచేటని కాబట్టి ఈ కొత్త చట్టాన్ని రద్దు చేసి, పాత చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఇంటింటి ఉపాధి క్యాంపెయిన్ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి, వెంకటరమణ, రైతు సంఘం నాయకులు బి.అప్పారావు, కౌలు రైతు సంఘం నాయకుడు రెడ్డి రమణ మూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు చందనపల్లి కృష్ణ పాల్గొన్నారు.

# కనుమ రోజున మేకల కాపరి ఇంట విషాదం



**మక్కువ, జనవరి 19 మేజర్ న్యూస్ :** కనుమ రోజున మేకల కాపరి ఇంట విషాద సాయిల్ అలముకున్నాయి వివరాల్లోకి వెళితే .. మండలం లోని కొండ బుచ్చంపేట గ్రామానికి చెందిన జెర్రీ సుధాకర్ తన మేకలను మేత కోసం తోలుకు వెళ్లాడు. కనుమ పండుగ రోజున గ్రామ సమీపంలో పొలంలో20 మేకలను మేపేందుకు తోలుకు వెళ్లాడు.. పొలం గట్లపై మేస్తున్న మేకలు ఒక్కసారిగా సమీపంలో ఉన్న ఈశ్వర రాజు ఆయిల్ పామ్ తోటలోకి వెళ్లి గుంపుగా ఒకే చోట మేతకు ఉపక్రమించాయి గుళికలు వాసన రావడంతో వెంటనే కాపరి మేకల వద్దకు వచ్చి చూడగా ధాన్యంలో విషపు గుళికలు కలిపి ఉన్న మిశ్రమాన్ని మేకలు తినడంతో వెంటనే మేకలను బయటకు తోలాడు. అయినా అప్పటికే ఉన్న ఆహారాన్ని పూర్తిగా మేకలు తినడంతో వెంటనే గ్రామంలోనికి వచ్చి కాపరి సుధాకర్ పశువైద్యాధికారు లను సంప్రదించాడు. వైద్య సిబ్బంది వచ్చేలాగా ఐదు మేకలు హఠాత్తుగా మృతిచెందాయి. దీంతో వైద్య సిబ్బంది విషాదం తిన్నట్లు గుర్తించి వైద్యం చేపట్టారు. వైద్యం చేసినప్పటికీ నాలుగు రోజులుగా తొమ్మిది మాత్రమే మృత్యువాత పడ్డాయి. దీంతో మేకల కాపరి బోరున విలపించసాగాడు.. సోషల్ మీడియాలో మేకల కాపరి భార్య రేవతి బోధన పలువురును కలచివేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం స్థానిక ఏహెచ్‌ఏ సుశీల మేకలు తిన్న ఆహారాన్ని శాంపిల్స్‌ను సేకరించారు.

# ఓజోన్ ఎయిర్ రిఫ్రెష్ టెక్నాలజీని కలిగి ఉన్న ఎక్స్ పర్ట్ కేర్ వాషింగ్ మెషీన్

**– వాషింగ్ మెషీన్ లతో వర్ల్ పూల్ ఫాబ్రిక్ కేర్‌ను తిరిగి ఊహించుకునేలా చేసింది – విలువైన దుస్తులకు సంకోచం మరియు రంగు పోవడం ఉండదు**



**విశాఖపట్నం, జనవరి 19, మేజర్‌న్యూస్:** గృహోపకరణాలలో అగ్రగామిగా ఉన్న వర్ల్‌పూల్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, అత్యాధునిక ఓజోన్ ఎయిర్ రిఫ్రెష్ టెక్నాలజీని కలిగి ఉన్న వర్ల్‌పూల్ ఎక్స్‌పర్ట్ కేర్ శ్రేణితో ఫాబ్రిక్ సంరక్షణను తిరిగి ఊహించుకుంటోంది. శుభ్రతతో పాటు బట్టల మన్నిక ను విలువైనదిగా భావించే వినియోగదారుల కోసం రూపొందించబడిన ఈ శ్రేణి, రోజువారీ లాండ్రీ అవసరాలకు శక్తివంతమైన వాష్ ను అందిస్తూనే, ఎలాంటి సంకోచంలి లేకుండా మరియు సున్నా రంగు ఫేడింగ్‌లి అందించే ఉన్నతమైన ఫాబ్రిక్ సంరక్షణపై దృష్టి పెడుతుంది. సున్నితమైన దుస్తులు, సందర్భోచిత దుస్తులు మరియు రోజువారీ దుస్తులను కూడా తరచుగా పూర్తిగా ఉతకడం కంటే రిఫ్రెష్ చేయవలసి ఉంటుంది. అయితే, వినియోగదారులు తరచుగా కొద్దిసేపు ధరించిన కనీ కనిపించేంత మురికిగా లేని దుస్తులను ఎక్కువగా ఉతకడం వల్ల ఫాబ్రిక్ దెబ్బతినడం, రంగు మసకబారడం మరియు దుస్తుల జీవితకాలం తగ్గడం జరుగుతుంది, ఎందుకంటే నేడు ఎటువంటి ప్రభావవంతమైన పరిష్కారం లేదు. ఈ సవాలును పరిష్కరించడానికి, వర్ల్‌పూల్ యొక్క ఎక్స్‌పర్ట్ కేర్ శ్రేణి ఓజోన్ ఎయిర్ రిఫ్రెష్ టెక్నాలజీని ఉపయోగించి ప్రియమైన దుస్తులకు సాంప్రదాయ వాషింగ్ కు సున్నితమైన, ఫాబ్రిక్–మొదటి ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. ఈ ఆవిష్కరణ గురించి వ్యాఖ్యానిస్తూ.

# ఐతం విద్యార్థులకు ఉద్యోగావకాశం



**టెక్కలి, జనవరి 19, మేజర్‌న్యూస్:** సమీపంలోని ఐతం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ప్రాంగణ నియామక ప్రక్రియలో ఎలైట్ ఇంజనీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు 25 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు తెలిపారు. ఎంపికైన వారికి వార్షికంగా రూ.3 లక్షల ప్రథమ వేతన ప్యాకేజీతో, హైదరాబాద్‌లో ఉద్యోగ నియామకం ఉంటుందని డైరెక్టర్ నాగేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్, తో పాటు,ప్రిన్సిపాల్ డా. ఎ.ఎస్. శ్రీనివాసరావు, డీన్ ప్లేసెమెంట్ డా ఎం సంతోష్ కుమార్, ప్లేస్ మెంట్ హెడ్ డా శ్రీకాంత్,తదితరులు విద్యార్థులను అభినందించారు.

# రీజనల్ స్థాయి క్రికెట్ పోటీలకు ఐతం విద్యార్థులు సన్నద్ధం!



**టెక్కలి, జనవరి 19, మేజర్‌న్యూస్:** సమీపంలోని ఆదిత్య (ఐతం) ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి, రీజనల్ స్థాయి పోటీలకు అర్హత సాధించి సన్నద్ధమయ్యారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజమండ్రిలోని గైట్ కళాశాలమైదానంలో జరగనున్న రీజనల్ స్థాయి క్రికెట్ పోటీల్లో ఐతం జట్టు విజయనగరం జట్టుతో ఆడనుందని పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, జట్టు భావనతో పాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. కళాశాలలో విద్యతో పాటు క్రీడలకు కూడా అన్ని రకాల ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు.రీజనల్ స్థాయిలోనూ ఐతం జట్టు ఉత్తమ ప్రదర్శనతో కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ.ఎస్. శ్రీనివాసరావు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా. పి.వి. మురళీధర్, పీడీలు ఎస్. లక్ష్మణ్ మూర్తి, టి. మురళి మోహన్, జె. తేజేశ్వరి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# సూర్య పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన

**: టీడీపీ నాయకులు**



**టెక్కలి, జనవరి 19, మేజర్‌న్యూస్:** సూర్య పత్రిక క్యాలెండర్ ను కాపుతెంబూరు పీఏసీఎస్ చైర్మన్ పోలాకి చంద్రశేఖర రావు,ఉపాధ్యక్షులు అభిలాష్, ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సూర్య ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

**– సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ**



**సారవకోట, జనవరి 19, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం గుమ్మపాడులో "జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథక" సౌజన్యంతో పశు ఆరోగ్య శిబిరాలను మొదటి రోజు గుమ్మపాడు గ్రామంలో ప్రారంభించిన సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ.ఈ శిబిరాలునేటి నుండి ఈనెల 31వ తేదీ వరకు మండల పరిధిలో ప్రతి పంచాయతీలో జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కత్తి'రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము పశుపోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించడం జరుగుతుందని తద్వారా రైతులకు రాయితీపై గడ్డి కత్తిరించు యంత్రాలు,పశుగ్రాస విత్తనాలు, రైతులకు పశదాన పంపిణీ, మినీ గోకులాల నిర్మాణం నిధులు 90% రాయితీపై మంజూరు, బహు వార్షిక పశుగ్రాసాల సాగు,మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో కూడా పశు వైద్యసేవలు అందించాలని లక్ష్యముతో కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా ప్రతినియోజకవర్గానికి రెండు చొప్పున మొత్తం 340 సంచార పశు ఆరోగ్య వాహనాలు మరియు స్టాఫ్'తో సేవలు అందించటం, పశు భీమా పథకం, పసుకిషన్ క్రెడిట్ కార్డు ద్వారా ఏటువంటి హామీ లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా 7% వడ్డీ'తో రూ. 1.60 లక్షలు పరిమితంతో క్రెడిట్ కార్డ్స్ అందించడం జరుగుతుందని, రాష్ట్రీయ గోకుల మిషన్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా రాష్ట్రీయ గోకుల మిషన్ ద్వారా కేవలం రూ. 150/– లకే లింగ నిర్ధారిత వీర్యనాలను అందించడం, ఏడాదికి ఒక దూడ పొద్దాలి తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనేదే కూటమీ ప్రభుత్వతో లక్ష్యమని సారవకోట మండల టిడిపి అధ్యక్షుడు కత్తి'రి వెంకటరమణ అన్నారు.ఈ కార్యక్రమంలో చీడిపూడి పశు వైద్యులు చల్ల కిషోర్, భద్రి వెటర్నరీ అసిస్టెంట్ అశోక్ కుమార్, క్యాలవలస, చిన్నగుజ్జువాడ సచివాలయం యానిమల్ హస్బండ్రీ అసిస్టెన్స్ పొన్నాడ సురేష్ కుమార్, పొన్నాన లక్షణానరావు మరియు రైతులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి గుండ కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి



**శ్రీకాకుళం, జనవరి 19, మేజర్‌న్యూస్:** ఇటీవల స్వర్గస్తులైన సీనియర్ నాయకులు గుండ. అప్పల సూర్యనారాయణ వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం జిల్లా మహిళ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత వారి కార్యాలయ సిబ్బంది, సి.డి.పి.ఓలు, సూపర్వైజర్లు మరియు అంగన్వాడీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారులను అంగన్వాడీలకు పంపుతున్నారని వారి నమ్మకాలను నిలబెట్టే విధంగా ప్రతి అంగనవాడి టీచర్ మరియు ఆయా బాధ్యతాయుతంగా నడుచుకోవాలని ఆదేశించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించుటలోనూ వారికి చక్కగా చదువు నేర్పించడంలో శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించే దిశగా ముందడుగు వేసిందని అన్ని సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ 55,706 అంగన్వాడి సెంటర్లు ఉన్నాయని అంగన్వాడి టీచర్లకు నెలకు 11,500 చొప్పున చెల్లించుట జరుగుతున్నదని జీతాలు పెంచినందున వారికి సంక్షేమ పథకాలు వర్తింపు చేయుటకు అవకాశం లేకుండా ఉందని, నెలకు పదివేల రూపాయలు ఆదాయం ఉంటే సంక్షేమ పథకాలు వర్తింపు చేయుటకు అవకాశం లేకుండా ఉందని ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని దీనిపై ప్రభుత్వం సానుకూలంగా ఉన్నదని తెలిపారు. పదవ తరగతి పాస్ అయిన 5000 మంది అంగన్వాడీ టీచర్లుగా చేశామని ఈ సందర్భంగా తెలిపారు. అంగన్వాడి సెంటర్లో త్రాగునీరు మరియు మరుగుదొడ్లు సౌకర్యాలు కల్పించుట జరుగుచున్నదని, అంగన్వాడి సెంటర్లకు సరఫరా చేయు కోడిగుడ్లు పాలు మరియు పౌష్టిక ఆహారం సరఫరా చేయుటలో ఎటువంటి నాణ్యత లోపములు ఉనట్లయితే అటువంటి కాంట్రాక్టర్లను రద్దు చేయచేయడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి సెంటర్లకు ఎలక్ట్రికల్ గ్యాస్టవ్ లను సరఫరా చేసినట్లు తెలిపారు. అంగన్వాడీలకు గ్రాడ్యుటి మరియు మట్టి ఖర్చులు వంటి వాటిని కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. గిరిజన హాస్టల్ లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాల్లో రోడ్లు నిర్మాణ పనుల్లో ఉత్తరాంధ్ర ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. డోలుమోత సహాయంతో వెళ్లే పరిస్థితి లేకుండా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, ట్రైబల్ వెల్ఫేర్ డి.డి. అన్న దొరై, జిల్లా మహిళ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి, ఐ. విమల, సి.డి.పి.ఓలు, సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాడ్రాపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ తీర్థం



**మునగపాక, జనవరి 19, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలదండలు వేసి నివాళులు అర్పించారు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహ నర్సింగరావుఆధ్వర్యంలో, మహిళలకు ముగ్గుల పోటీలు, స్లో సైకిల్, గవర్ల అనకాపల్లి మహిళలతో సేవ గరిడి, చిడతలు, వంటి విధంగా నిర్వహించడం జరుగుతుందని అని అన్నారు ఈ సందర్భంగా మల్ల వరహా నర్సింగరావు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేనివిధంగా మా వాడ్రాపల్లి గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్ పేరున తీర్థం నిర్వహించి,రైతులకు, మహిళలకు,ప్రజలకు,అనేకపోటీలు నిర్వహించడం, పేదవారికి సుమారు 200 మంది దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ప్రతి యాట నిర్వహిస్తున్నామని మల్ల నర్సింగరావు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ టిడిపి అధ్యక్షుడు ఆడారి బాలాజీ, మల్ల శంకర్, సూరిశెట్టి శివ, సూరిశెట్టి నరసింహమూర్తి, ఎర్రవరపు ప్రసాదు, సూరిశెట్టి రాము, సూరిశెట్టి జగదీష్, విల్లూరి సూరిబాబు, జనసేన నాయకులుకాండ్రేగుల రాము, బత్తిన తలుపులరావు, కోయిలాడ రెడ్డి నాయుడు, కొయిలాడు సత్య, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో భాగంగా అధికారులతో సమాసమై త్వరగా పూర్తి చేయాలని

**– తెలియపరిచిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**



**అచ్చుతాపురం, జనవరి 19, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం, అచ్యుతాపురంలో గల ఏపీఐఐసీ కార్యాలయంలో అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు నిర్మాణాన్ని వేగవంతం చేయడంలో భాగంగా ఆర్ అండ్ బి, పోలీసు శాఖలతో సమీక్ష నిర్వహించిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్యుతాపురం – అనకాపల్లి రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. అవసరమైతే మ్యాన్ పవర్ ని పెంచి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు.అదే విధంగా ఇంజనీరింగ్ విభాగ అధికారులతో రొడ్డుకు సంబంధించిన కల్వర్టు పనులపై ఆరా తీశారు. నిర్మాణ పనులు వేగవంతం చేయనున్నందున వాహన రాకపోకలు ప్రత్యామ్నాయం చూపి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకూ ప్రతీ రోజూ అధికారులు చేయాలనుకున్న పనులకు సంభందించిన పనులపై ముందు రోజే నివేదిక తయారు చేసుకోవాలని సూచించారు.అలాగే టి డి ఆర్ బాండ్లు ఎంతవరకు వచ్చాయో తెలియజేయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# సినీ పాటల రచయిత కాసర్ల శ్యామ్‌కు 15 వ వేటూరి పురస్కారం



**పాయకరావు, జనవరి 19, మేజర్‌న్యూస్:** వేటూరి సాహితీ పీఠం, శ్రీ ప్రకాష్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వేటూరి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 29న ప్రముఖ సినీ పాటల రచయిత కాసర్ల శ్యామ్ కి వేటూరి పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నట్లు వేటూరి సాహితీ పీఠం వ్యవస్థాపక కార్యదర్శి కలగ రామజోగేశ్వర శర్మ తెలిపారు. ఇప్పటి వరకూ 14 మంది సినీ, సాహితీ రంగ ప్రముఖులకు వేటూరి పురస్కారాలను గత పద్నాలుగు సంవత్సరాలుగా ప్రధానం చేశారు. 15వ వేటూరి పురస్కారాన్ని ప్రముఖ సినీ పాటల రచయిత కాసర్ల శ్యామ్ కి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ వేటూరి సాహితీ పీఠానికి శాశ్వత గౌరవ అధ్యక్షులుగా తనికెళ్ల భరణి, వ్యవస్థాపక అధ్యక్షులు గా చక్కా సూర్యనారాయణ, అధ్యక్షులు గా సిహెచ్.వి.కె నరసింహారావు వ్యవహరిస్తున్నారు. 15 వ వేటూరి పురస్కారాన్ని ఈ నెల 29 న తుని పట్టణంలో గల చిట్టూరి మెట్రో నందు నిర్వహిస్తున్నట్లు శ్రీ ప్రకాష్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సిహెచ్.విజయ్ ప్రకాష్ తెలిపారు.

# వైయస్సార్ పార్టీ ఆదేశాల మేరకు వైఎసచవతీతీచర్సిపి గ్రామ కమిటీ కార్యకర్తలకు ఇన్సూరెన్స్ ఐడి కార్డులు నమోదు కార్యక్రమం

**– కోరుకుంటూ అచ్చుతాపురం మండల యువజన అధ్యక్షులు గొంగోలి శ్రీను తెలిపారు**



**అచ్చుతాపురం, జనవరి 19, మేజర్‌న్యూస్:** సోమవారం వైస్సార్సీపీ పార్టీ ఆదేశాలు తో వైస్సార్సీపీ గ్రామ కమిటీ ఒకార్యకర్తలు ఇన్సూరెన్స్ ఐ డి కార్డ్స్ జనవరి లోపు నమోదు చెయ్యాలి అని మరియు రెండు గ్రామాలు కి ఒకరు నీ పరిశీలకులు గా నియమించడం జరిగింది ఇందులో భాగముగా రామన్న పాలెం భోగాపురం కారుకుండి గంగూలీ శ్రీను పరిశీలకుడు గా నియమించిడ ము జరిగింది.

# మోసయ్యపేటలో అధ్వానంగా ఉన్న డ్రైనేజీలను పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**అచ్చుతాపురం, జనవరి 19, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం, అచ్యుతాపురం మండలం మోసయ్యపేటలో పర్యటించి డ్రైనేజీలు పరిశీలించిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా అక్కడ ఉన్న డ్రైనేజీలను పరిశీలించారు. తక్షణమే పూడికతీత పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం ఒక కర్రతో ఎంత లోతు ఉందనేది స్వయంగా కొలిచి,డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించి, డ్రైనేజీల నిర్మాణాన్ని చేపడతామని మోసయ్యపేట గ్రామస్తులకు హామీ ఇచ్చారు.అక్కడే ప్రజలు, అధికారులతో కూర్చుని మ్యాప్ ని పరిశీలించారు. అదే విధంగా డ్రైనేజీలపై అనధికారికంగా ఉంచిన పలకలను తొలగించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాలలో మోసయ్యపేట ప్రజలను కన్నబాబు డ్రైనేజీలు నిర్మాణం చేయకుండా మోసం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు తదిరులు పాల్గొన్నారు.



**మునగపాక, జనవరి 19, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో పశువుల పశు వైద్య శాఖ డిపార్ట్మెంట్ నుంచి పశువులకి ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పశు వులు డాక్టర్ దురుసుమంచి రాణి, సహస్ర సిబ్బంది శ్రీదేవి రమేష్,మిగతా సిబ్బంది పాల్గొనడం జరిగినది అలాగే గ్రామం కూటమి నాయకులు కోయిలాడ దశావతారం, సూరిశెట్టి శివాజీ, కాండ్రేగ నూక అప్పారావు,దాడి చిన్నారావు సూరిసెట్ నరసింహమూర్తి కొయ్యిలాడ వెంకటరెడ్డి నాయుడు, కొయిలడ తేజ, మద్దాల నర్సింగరావు, అధిక సంఖ్యలో ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# సోమవారం ఎమ్మెల్యే ఇంటి వద్ద పంచాయితీ ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సమావేశం



**అచ్చుతాపురం, జనవరి 19, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం ఎస్ టి బి ఎల్ వద్ద సోమవారం పంచాయతీ, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశమైన నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ సుందరపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో నియోజకవర్గంలో గల 107 గ్రామాలలో ఎక్కడైనా నీటి ఎద్దడి కలిగే అవకాశం ఉన్న గ్రామాలపై ఆరా తీశారు.అవసరం ఉన్న చోట తగు జాగ్రత్తలు ఇప్పటి నుంచే తీసుకోవాలని సూచించారు.అదే విధంగా పంచాయతీ శాఖ అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గాను ఇప్పటివరకు ఏయే ప్రపోజల్స్ పెట్టారు.. ఎంతవరకు నిధులు మంజూరయ్యాయన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు.ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ చెరువులు,కాలువల నిర్వహణకు ఎంత ఖర్చు అవుతుందనేది చర్చించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సూర్య పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన

**– చిట్టీ ఫిన్ సెర్వ్ అసోసియేట్ అధినేత డాక్టర్ ధవళ వెంకటేష్**



**టెక్కలి, జనవరి 19, మేజర్‌న్యూస్:** సూర్య పత్రిక క్యాలెండర్ను చిట్టీ ఫిన్ సెర్వ్ అసోసియేట్ అధినేత డాక్టర్ ధవళ వెంకటేష్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, సూర్య ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు జిసిసి చైర్మన్ పరామర్శ



**అరకులోయ, జనవరి 19, మేజర్‌న్యూస్:** ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన దైవ సేవకుడు పొద్దు.ఫిలిప్, స్థానిక ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ బురిడి.ప్రసాద్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, మాజీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పరామర్శించారు. అరకులోయ మండలంలోని జనంగుడ,పెద్దగంగుడి గ్రామాలను జిసిసి చైర్మన్ సోమవారం సందర్శించి బాధిత కుటుంబాలకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గిరిజనుల మరణ సంఘటనకు సంబంధించిన విషాదకర సమాచారం ముందుగా తెలిసినప్పటికీ కొన్ని కారణాల వల్ల అందుబాటులో లేకపోవడంతో ఆలస్యంగా వారి స్వగ్రామాలకు వెళ్లి మృతుల కుటుంబీకులను కలిసి వారిని పరామర్శించి అండగా ఉంటామని కిడారి. శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు.ఈ కష్ట సమయంలో కుటుంబాలకు ఆయన ధైర్యాన్ని నూరిపోసారు.ఈ సందర్భంగా మృతుల సేవలను స్మరించుకొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని జిసిసి చైర్మన్ ప్రార్థించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ గిరిజన నాయకుడు,మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు పొద్దు. అమ్మన్న తండ్రి పొద్దు.ఫిలిప్, విశ్రాంత గిరిజన ఉపాధ్యాయుడు బురిడి. ఆనంద్ సోదరుడు బురిడి. ప్రసాద్ మరణించడం దురదృష్టకరమని కిడారి. శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో. సాయిరాం,రాష్ట్ర కనీస వేతనాల బోర్డు సభ్యుడు సుబ్బారావు,రాష్ట్ర లేబర్ బోర్డు సభ్యుడు మొస్య. జోగులు అనంతగిరి మాజీ పార్టీ మండల అధ్యక్షులు బుజ్జి బాబు,మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న,దారేలా సర్పంచ్ పాండు రంగ స్వామి, చినలబుడు పంచాయతీ మాజీ సర్పంచ్ వంతల. పూర్ణ, టీడీపీ నాయకులు మండ్య గురు స్వామి,అప్పలరాజు, బొంజుబాబు, రమేష్,కామేష్, మురళి, మల్లేష్, సాగర్, ప్రసాద్ సుందరరావు, మహిళా నాయకులు కళావతి, ద్రౌపతి, నూకరత్నం, దీనా, సౌజన్య, జనసేన వీర మహిళా రత్న ప్రియా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండ అప్పల సూర్యనారాయణ ప్రజా నాయకులు



**ఆమదాలవలస, జనవరి 19, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి దివంగత గుండ అప్పల సూర్యనారాయణ రాజకీయాల్లో నిబద్ధత ఉన్న ప్రజా నాయకులు అని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. పురపాలక సంఘం మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, మాజీ కౌన్సిలర్స్ తో కలిసి సోమవారం మాజీ ఎమ్మెల్యే గుండ సతీమణి లక్ష్మీదేవిని పరామర్శించారు. రాజకీయాల్లో విలువలు నేర్పి పదవులకు అప్పల సూర్యనారాయణ వన్నె తెచ్చారని గుర్తు చేశారు. అభివృద్ధి ప్రదాతగా, ముక్కు సూటి మనిషిగా పేరుపొందారున్నారు. సున్నితమైన రాజకీయాలు చేసి అందరి అభిమానాన్ని పొందగలిగారని చెప్పారు. ఎదిగే కొద్దీ ఒదిగే మనిషిగా గుర్తింపు పొందారు అని చెప్పారు. శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలో ఆమదాలవలస పురపాలక సంఘం నాలుగు వార్డులు ఉన్నాయని వాటి అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా విద్యాసాగర్ గుర్తు చేశారు. ఊసవానిపేట బస్సు షెల్టర్, సప్తపురాల, చింతాడ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేశారన్నారు. అటువంటి వ్యక్తిని పార్టీ కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ పరామర్శించిన వారిలో ఆమదాలవలస పట్టణ పార్టీ మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, మాజీ కౌన్సిలర్ రెడ్డి గౌరీ, కింజరాపు సుప్రియ, పలువురు టిడిపి అభిమానులు ఉన్నారు.

## “గిరి”మహిళ ప్రాణాలు కాపాడిన డాక్టర్ రాము

### - మహిళ కడుపులోని కణితి తొలగింపు



**అరకులోయ, జనవరి 19, మేజర్‌న్యూస్:** గత రెండు సంవత్సరాలుగా పొత్తి కడుపు నొప్పితో బాధపడుతున్న గిరిజన మహిళ కడుపులోని కణితిని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, జనరల్ సర్జన్ డాక్టర్ లగుడు.రాము తొలగించారు.చావే శరణ్యమని బతుకుతున్న గిరిజన మహిళ కడుపులోని కణితిని శస్త్ర చికిత్స ద్వారా ఆయన సునాయాసంగా సోమవారం తొలగించి మహిళకు ప్రాణ బిక్ష పెట్టారు. అరకులోయ మండలంలోని మొర్రిగుడ గ్రామానికి చెందిన 40 ఏళ్ల వయసు గల గిరిజన మహిళ వంతల.లచ్చు కడుపులోని 9.5 కిలోల అతిపెద్ద అండాశయ కణితిని ఏరియా ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది సహకారంతో డాక్టర్ రాము తొలగించి శస్త్ర చికిత్సను విజయవంతం చేశారు.బాధిత మహిళను విశాఖ మహానగరం కింగ్ చార్జ్ ఆసుపత్రికి,పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించకుండా ఇక్కడి వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రిలో లభ్యమయ్యే వైద్య పరికరాలతో అతి కొద్ది సమయంలో శస్త్ర చికిత్స నిర్వహించి బాధిత మహిళ ప్రాణాలను కాపాడారు.ఈ ఆసుపత్రిలో గత రెండేళ్లు మూడు అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహించి డాక్టర్ లగుడు.రాము సక్సెస్ అయ్యారు.ఈ ప్రాంత వాసులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్,జనరల్ సర్జన్ డాక్టర్ రామును గిరిజన ప్రజా ప్రతినిధులు,బాధితుల బంధువులు,బాధితులు అభినందిస్తున్నారు.ఈ శస్త్ర చికిత్స కార్యక్రమంలో మత్తు వైద్యులు అప్పారావు,డాక్టర్ గీత,స్టాఫ్ నర్స్ రాజకుమారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జనతా వారధికి పిర్యాదులకు మూడవ వారం

### - ప్రజా పిర్యాదుల కార్యక్రమం లో అధికారులకు ఇరవై పిర్యాదు లు అందజేసిన సిరిపురం



**కొత్తూరు, జనవరి 19, మేజర్‌న్యూస్:** జిల్లా ప్రజా పిర్యాదుల విభాగానికి జనతా వారధి క్రింద జిల్లా బీజేపి అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు సమక్షంలో జనతా వారధి కమిటీకి వచ్చిన ఇరవై పిర్యాదులను, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ , జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ కు సిరిపురం తన కమిటీ సభ్యులతో కలసి అందజేశారు.జిల్లాలోని సమస్యలు , ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అధికారులకు తెలియ జేసీ, ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యం గా బీజేపి పనిచేస్తుందని అన్నారు. రాష్ట అధ్యక్షులు పి యన్ మాధవ్ ఆదేశాలు మేరకు జిల్లాలో జనతా వారధి కార్యక్రమం క్రింద మూడు రాఎశ్రీప్త్రవ్ గా ప్రజాసమస్యలు జనతా వారధి కమిటీ జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తున్నట్లు సిరిపురం తెలియ జేశారు.భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అధికారులకు ప్రతి వారం అందజేస్తున్న పిర్యాదు లను పరిష్కారం చేస్తున్నట్లు జిల్లా అధికారులు తెలియ జేశారని అన్నారు. జనతా వారధి కార్యక్రమం క్రింద మండలాల్లో సమస్యలు పై పిర్యాదులు సేకరించి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి భారతీయ జనతా పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు తో సహా జనతా వారది కమిటీ సభ్యులు నారాయణ శెట్టి కల్పన,ధన్నాన మదన్ ,లాయర్ జగన్ మోహన్ , బైరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేట మండలంలో సుడిగాలి పర్యటన

### - సచివాలయ, రికార్డుల తనిఖీ - పట్టాదార్ పాస్ బుక్ పొందిన రైతులతో ముఖా ముఖి - జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజా



**పాడేరు, జనవరి 19, మేజర్‌న్యూస్:** అల్లరి జిల్లా, హుకుంపేట మండలంలోని పలు గ్రామాలు పర్యటించి పట్టాదార్ పాస్ బుక్స్ పంపిణీపై ఆరా తీసి, లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించి జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి ఉదయయం హుకుంపేట మండలంలోని పలు గ్రామాలు విస్తృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సేవలు, కార్యాలయాల పనితీరును పరిశీలించడమే లక్ష్యంగా ఆమే ఈ రోజు సుడిగాలి పర్యటన చేసారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని రైతుల భూములు రి సర్వే నిర్వహించి, రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసుబుక్కులను ముద్రించి, అర్హులైన లబ్ధిదారులందరకు పట్టాలు పంపిణీ చేసిన, రైతులతో ముఖాముఖి నిర్వహించి పట్టాల పంపిణీలో అవకతవకలు ఏమైనా జరిగాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీపై రైతులతో నేరుగా మాట్లాడారు. పాస్ పుస్తకాలు సకాలంలో అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించి, రెవెన్యూ సేవలపై వారి అభిప్రాయాలను సేకరించారు. ఉప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది పనితీరుపై సమీక్షించారు. ఆసుపత్రిలో మందుల నిల్వలు, డాక్టర్ల, సిబ్బందికి సంబందించిన హాజరు పట్టిక, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందిని హెచ్చరించారు. బాకూరు గ్రామ సచివాలయాన్ని సందర్శించి, సిబ్బంది పనితీరుపై సమీక్షించారు. సచివాలయ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పెండింగ్?లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు అమలు పై అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటమే కాక వారికి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని చూడటం మన బాధ్యత అని అన్నారు. ఈ పర్యటనలో స్థానిక మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పశువులు ఆరోగ్యానికి విధిగా నట్టల నివారణ మందు త్రాగించాలి

### - పశుసంవర్ధక శాఖ ఏడి పుష్ప



**రావికమతం, జనవరి 19, మేజర్‌న్యూస్:** పాడి పశువులు గొర్రెలు మేకలు ఆరోగ్యవంతంగా వ్యాధి నివేదిక శక్తి పెంపొందించేందుకు పశు సంవర్ధక శాఖ వైద్యులు నిత్యం కృషి చేస్తున్నారని రావికమతం సబ్ డివిజన్ పశుసంవర్ధక శాఖ ఏడి పుష్ప తెలిపారు. మండలంలో మరుపాక పంచాయతీ గొల్లపాలెంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. చలికాలంలో పశువులు వివిధ రకాల వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నెలాఖరి వరకు పసివచ్చే శిబిరాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. దీనికోసం 13 డోసులు నట్టల నివారణ ముందు, 6వేల డోసుల ముద్ద చర్మవ్యాధి టీకాలు, 20వేల కొక్కెర వ్యాధి టీకాలు సబ్ డివిజన్ కు కేటాయించారని ని తెలిపారు. నటల నివారణ మందు తాగించడం వలన పమేత ఎక్కువగా తిని పశువులు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి నూకేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగునిపై దాడి అమానుషం

**– బీజేపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు**



**అనకాపల్లి, జనవరి 19, మేజర్‌న్యూస్:** రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాలు మేరకు అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన జనతా వారధి కార్యక్రమానికి వచ్చిన పిర్యాదుల గురించి జిల్లా కలెక్టర్ కి ప్రజలు తరపున ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ సబ్బవరం మండలం అమృతపురం పంచాయతీ చింతగట్ల గ్రామానికి చెందిన రాయవరపు అప్పలనాయుడు అనే దివ్యాంగునిపై దాడి చేసి, ఫోన్ లాక్కొని దౌర్జన్యం చేసిన బైలపూడి రామారావు అనే వ్యక్తిని తక్షణమే అరెస్ట్ చేసి బాధితునికి న్యాయం చేసి వ్యవస్థల మీద సామాన్యులకు నమ్మకం కలిగేలా చేసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జనతా వారధి కన్వీనర్ గొర్లె రామునాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు దొగ్గ ఈశ్వర ప్రసాద్, జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు షేక్ బాబాజీ, జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు గొటివాడ సామ్రాట్ కుమార్, అనకాపల్లి రూరల్ మండల అధ్యక్షులు తాతారావు, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు ఎత్తుల డేవిడ్ రాజు, అక్కిరెడ్డి అప్పారావు, రాము తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో సినీ డైరెక్టర్ అనిల్ రావిపూడి

**– బ్రహ్మరథం పట్టిన సినీ అభిమానులు**



**అనకాపల్లి, జనవరి 19, మేజర్‌న్యూస్:** మెగా స్టార్ చిరంజీవి కథా నాయకుడుగా నటించిన మన శంకర వరప్రసాద్ చిత్రం సంక్రాంతి విన్నర్ గా నిలచి అన్ని ఏరియాల్లో విజయవంతంగా ప్రదర్శించబడుతున్న సందర్భంగా ఈ చిత్ర దర్శకులు అనిల్ రావిపూడి అనకాపల్లి రామచంద్ర థియేటర్ లో ప్రేక్షకులను సోమవారం కలుసుకొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా దర్శకులు అనిల్ రావిపూడి మాట్లాడుతూ మన శంకర వర ప్రసాద్ చిత్రం అన్ని ఏరియాల్లో  కొత్త రికార్డులు నెలకొల్పుతుందని, నా ప్రతి చిత్రాన్ని ఆదరిస్తున్న మీకు కృతజ్ఞతలు అన్నారు. అనకాపల్లి రామచంద్ర థియేటర్ లో మొదటివారం టౌన్ రికార్డు కలెక్షన్ వసూలు చేయడం సంతోషం అని అన్నారు. ఈ సందర్భంగా థియేటర్ ప్రొప్రైటర్ డి.వీ.వి. గోపాలరాజు దర్శక నిర్మాతలు సాహు గారపాటి, అనిల్ రావిపూడిను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంపిణీదారులు అన్నపూర్ణ ఫిలింస్ సుబ్బయ్య, సురేష్ మూవీస్ వేణుబాబు, వెంకటేశ్వర థియేటర్ అధినేత మళ్ల వెంకట్రావు, సత్య నారాయణ థియేటర్ బుద్ద శ్రీను, అనకాపల్లి చిరంజీవి అభిమాన సంఘం నాయకులు గల్లా కొండలరావు, మళ్ల శ్రీను, బోడ్డేడ శ్రీనివాసరావు, తాడి రామకృష్ణ, కొమ్మోజు రాజు, వెంకటేష్ అభిమాన సంఘం నాయకులు పోలమరశెట్టి చందు, రోషన్ కుమార్, రాము, రాయి వెంకట రమణ తదితరులు పాల్గొని దర్శక, నిర్మాతలను ఘనంగా సత్కరించారు.

# అచ్చుతా డిగ్రీ కాలేజీ విద్యార్థులకు పీజే చదువుపై డిగ్రీ విద్యార్థులకు అవగాహన సదస్సు



**అచ్చుతాపురం, జనవరి 19, మేజర్‌న్యూస్:** సోమవారం అచ్యుత డిగ్రీ కళాశాలలో పీజీ చదువుల మీద మరియు రీసెర్ఛ్ మీద డిగ్రీ విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ శ్రీ ఎస్ సోమేశ్వరరావు  విచ్చేశారు వారు డిగ్రీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత చదువులతో మంచి భవిష్యత్తు ఉందని డిగ్రీ తర్వాత విద్యార్థులు విద్యను ఆపకుండా పీజీలో ఉన్న అవకాశాలు రీసెర్ఛ్ చేయడం వల్ల కలిగే లాభాలు వివరించారు ఏ పరీక్షకు ఏ ఏ ఎగ్జామ్స్ ఎలా ప్రిపేర్ అవ్వాలని తెలియపరిచారు తాను కూడా సామాన్య కుటుంబం నుంచి వచ్చి ఐఐటీలో ప్రొఫెసర్ గా ఉండి ఎంతో మంది విద్యార్థులను రీసెర్ఛ్ స్కాలర్స్ గా తయారు చేస్తున్నామని తెలియపరిచారు విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో అచ్యుత విద్యాసంస్థల కరస్పాండెంట్ పల్లి శేషగిరిరావు రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ మల్లేశ్వరరావు లెక్చరర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గణపర్తిలో రైతులు కూర్చోవడానికి సిమెంట్ బంచిలు విరాళం



**మునగపాక, జనవరి 19, మేజర్‌న్యూస్:** మండలం లో, గణపర్తి గ్రామములో ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి వేడుకలను ఘనముగా నిర్వహించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గణపర్తి మాజీ సర్పంచ్ శ్రీమతి ఆడారి సరస్వతి 8 సిమెంట్ బెంచీలను వృద్దులు, మరియు రైతులు కూర్చొని విశ్రాంతి తీసుకొనుటకు వారి యొక్క సొంత నిధుల 25,000 /- రూపాయలు తో బెంచీలను మాజీ సర్పంచ్  కర్రి రామనాగేశ్వరరావు, ప్రారంభించారు,  ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఆడారి గోపి, ఉపాధ్యక్షులు చదరం శంకర్, సెక్రటరీ యల్లపు శంకర్, యూత్ ప్రెసిడెంట్ కర్రి ధరవేంకట శంకర్, రోలుగెడ్డ నీటిసంఘము అధ్యక్షులు చదరం నూకప్పరావు, కాంద్రేగుల రమణ, కాంద్రేగుల హేమ, చదరం సత్తిబాబు, కాంద్రేగుల నూకునాయుడు, గొంది రాజు, పొనమళ్ళ శ్రీను, టిడిపి కుటుంబసభ్యులు గ్రామపెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేడుకగా యోగి వేమన జయంతి వేడుకలు

**– చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**



**అనకాపల్లి, జనవరి 19, మేజర్‌న్యూస్:** ప్రజా కవి, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవార ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వేమన చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వేమన తన పద్యాల ద్వారా సమాజంలోని మూఢనమ్మకాలను పారద్రోలి, మానవతా విలువలను చాటిచెప్పారని కొనియాడారు. అతి సామాన్యమైన భాషలో గంభీరమైన జీవిత సత్యాలను బోధించిన గొప్ప దార్శనికుడు వేమన అని పేర్కొన్నారు. వేమన అందించిన సందేశాలు నేటి సమాజానికి, ముఖ్యంగా యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో నడవడం మనందరి బాధ్యత అని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, రమేష్, ఎస్సైలు రమణయ్య, ప్రసాద్, సురేష్ బాబు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని యోగి వేమనకు నివాళులర్పించారు.

# గంగాదేవి పేటలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



**మునగపాక, జనవరి 19, మేజర్‌న్యూస్:** మండలంలో గంగాదేవి పేట గ్రామంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, స్వీట్ బాక్సులు, పప్పు దినుసులు, బియ్యం, గ్రామ ఉపసర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర దంపతులు అందజేశారు, ఈ సందర్భంగా మొల్లేటి దేవిచంద్ర మాట్లాడుతూ గ్రామాలు సస శ్యామలంగా, అభివృద్ధి గా ఉన్నాయి అంటే, పారి శుద్ధి కార్మికుల పాత్ర చాలా కీలకమైనదని అన్నారు, గత ఐదు సంవత్సరాల నుంచి  పారిశుద కార్మికులను సత్కరించడం చేస్తున్నామని,  మన సంపాదనలో కొంతమేర సేవా కార్యక్రమాలకు ఉపయోగించడంలో వచ్చే ఆనందం వేరని  ఉప సర్పంచ్ దేవి చంద్ర అన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 19, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాన్ని  విజయవంతంగా నిర్వహించేందుకు  అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని  జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. వేడుకల నిర్వహణ, ఇతర ఏర్పాట్లపై కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో  సోమవారం జిల్లా అధికారులతో  సమన్వయ  సమావేశం నిర్వహించి ఆదేశాలు జారీచేసారు. జనవరి 26న స్థానిక ఎన్.టి.ఆర్. స్టేడియంలో  వేడుకల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రోటోకాల్, సంప్రదాయం ప్రకారం అందరినీ ఆహ్వానించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతిబింబిస్తూ శకటాలను తీర్చిదిద్దాలని, స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మైదానం సిద్ధం చేయాలని, అక్కడ అలంకరణ ఏర్పాట్లు చేయాలని, వీఐపీ, వీవీఐపీలు కూర్చునేందుకు వీలుగా సీటింగ్ ఏర్పాట్లు, సాధారణ పౌరులు వేడుకులను వీక్షించేందుకు అనువుగా గ్యాలరీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. పి.ఎ. సిస్టమ్, శానిటేషన్ నిర్వహణ, తాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. బహుమతుల అందజేత, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన, గీతాలపన, ప్రగతి నివేదిక తదితర కార్యక్రమాల ఏర్పాట్లలో అధికారులంతా సమన్వయంతో వ్యవహరించాలని, పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ చట్టం పటిష్టతపై ప్రచారం



**అరకులోయ, జనవరి 19, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకం చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఎంజిఎనఎవతీతీచరవతీతీచజిఎస్ స్థానంలో నూతనంగా ప్రవేశపెట్టిన వి బి జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అరకులోయ మండలంలోని బస్కీ పంచాయతీకి చెందిన మొర్రిగుడ,గాయిబంద, పూసాలి,బొండాం పంచాయతీలోని కొత్తవలస, పద్మాపురం మేజరు పంచాయతీకి చెందిన దుమ్ముగుడ కాలనీలలో సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. బస్కీ పంచాయితీలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి.రామారావు,బురిడి. దశరథ్,పద్మాపురం మేజర్ పంచాయతీలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఉమామహేశ్వరరావు,ఆ పంచాయతీ ఉప సర్పంచ్ జన్ని.భగత్ రామ్,బొండం పంచాయతీలో సిపిఎం మండల నాయకుడు జి. బుజ్జిబాబు నాయకత్వంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రజలకు పని కల్పించే బాధ్యత నుండి తప్పించుకోవడానికి ఉపాధి హామీ చట్టంలో మార్పులు తీసుకొచ్చారని,ఉపాధి హామీ చట్టం మార్పు వలన పేదలకు పని హక్కు లేకుండా పోతుందని, 2005 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రకారం కేంద్రం 90% నిధులు సమకూరుస్తే రాష్ట్రం 10% మాత్రమే భరించేదని, ప్రస్తుతం నరేంద్ర మోడీ బలవంతంగా ఉపాధి హామీ చట్టంలో మార్పులు తీసుకువచ్చి కేంద్రం 60 శాతం నిధులు కేటాయించి 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి భారం మోపడం జరిగిందని, దీంతో పేదలకు ఉపాధి కూలీలకు సకాలంలో కూలీలు చెల్లించే అవకాశం లేకుండా పోతుందని. యుపిఏ 1 ప్రభుత్వంలో సిపిఎం పార్టీ ఒత్తిడితో కామన్ మినిమం ప్రోగ్రాం లో భాగంగా ప్రజలకు పని గ్యారంటీ చేయాలని,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చేయించడం జరిగిందని, దీనివలన పురుషులతో పాటు మహిళలకు సమానంగా వేతనాలు వచ్చిందని,ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తూ రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని,200 రోజులు పని దినం క ల్పించాలని,పని ప్రదేశంలో ప్రమాదం జరిగితే నష్టపరిహారం చెల్లించాలని, పనిముట్లు అందించాలని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది.దేశంలో 71 లక్షల మంది ఉపాధి హామీ పథకంలో పని చేస్తూ ఉంటే అందులో 18.63% దళితులు 17.32 శాతం గిరిజనులు 36 శాతం అట్టడుగులో ఉన్న దళితులు, మైనారిటీలు అగ్రకుల పేదలు ఉన్నారని, పెత్తందారులకు భూస్వాములకు అనుగుణంగా ఉపాధి హామీ చట్టాన్ని సవరణ చేసి స్కీం పేరుతో రాష్ట్రానికి పని గ్యారంటీ లేకుండా నరేంద్ర మోడీ చేస్తున్నారని, రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్రానికి భయపడి చట్టం నిర్వీర్యం చేస్తున్న నిర్ణయానికి మద్దతు పలికి పేదలకు పనులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, దీనిని వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ ప్రతి వ్యక్తికి పని గ్యారంటీ ఉండాలని చెప్పి ఉపాధి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని మండలంలో విస్తృతంగా ప్రచారం చేపట్టినట్టు సిపిఎం నాయకుడు కిండంగి. రామారావు,సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యుడు వి. ఉమామహేశ్వరరావు విలేకరులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మంపురం పంచాయతీ నాయకులు జన్ని.భగత్,జి.సీతన్న,టి. సీతారాం,జి.రామస్వామి, టి. దేవరాజు, టి.అప్పలస్వామి, జి.రామన్న, కె.మార్కండ్ కె. జాయా తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి

**– జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి**

**– పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో 38 ఫిర్యాదులు**




**శ్రీకాకుళం, జనవరి 19, మేజర్‌న్యూస్:** పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో స్వీకరించిన ప్రజా ఫిర్యాదులు పునరావృతం కాకుండా, ఆయా ఫిర్యాదులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (PGRS)' నిర్వహించారు. ముందుగా వృద్ధులు, దివ్యాంగుల వద్దకు జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్లి వారి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన 38 మంది ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి, వారి ఫిర్యాదుల వివరాలను తెలుసుకున్నారు. అన్ని ఫిర్యాదులపై చట్టప్రకారం విచారణ జరిపి, సత్వరమే పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అలాగే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫిర్యాదులపై చర్చించి, త్వరితగతిన విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యల పూర్తి వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూవివాదాలు, కుటుంబ సమస్యలు, మోసపూరిత కేసులు, ఆస్తి తగాదాలు, కొట్లాటలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 38 ప్రజా ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి.

## బిజెపి జాతీయ అధ్యక్షుని ఎంపిక మద్దతుగా నామినేషన్ పత్రాలపై పత్రాలపై సంతకం చేస్తున్న ఎమ్మెల్యే



**రణస్థలం, జనవరి 19, మేజర్‌న్యూస్:** బీజేపీ జాతీయ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన నితిన్ నబీన్‌ను పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నిక కు సంబంధించి నామినేషన్ దాఖలు చేయనున్నారు, ఆయన అభ్యర్థిత్వానికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ బిజెపి పార్టీ నుండి ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావునామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుల ఎన్నిక ప్రక్రియ లో భాగస్వామ్యం అయ్యే అవకాశం పార్టీ తనకు కల్పించినందుకు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేసారు. చిత్రంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రాజు , అధికార ప్రతినిధి యామిని ఉన్నారు.

## వేమన నీతి సూత్రాలు నేటికీ అనుసరణీయం

**- జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి**



**శ్రీకాకుళం, జనవరి 19, మేజర్‌న్యూస్:** విశ్వదాభిరామ వినురవేమా అంటూ సమాజాన్ని జాగృతం చేసిన మహానుభావుడు యోగి వేమన అని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. యోగి వేమన జయంతి సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వేమన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, యోగి వేమన ప్రజాకవిగా, సామాజిక సంస్కర్తగా సమాజంలో గొప్ప గుర్తింపు పొందారని తెలిపారు. కులమత భేధాలు, మూఢ నమ్మకాలను రూపుమాపేందుకు తన పద్యాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని అన్నారు. సమాజంలో సమానత్వం, మానవ విలువలు, నైతికత పెంపొందించడంలో వేమన చేసిన సేవలు అమూల్యమన్నారు. వేమన శతకంలోని సందేశాలు నేటికీ ప్రాసంగికంగా ఉండి ప్రతి ఒక్కరూ ఆచరించదగినవని తెలిపారు.అటువంటి మహనీయుడిని స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.వి.రమణ, డీఎస్పీ శేషాద్రి, ఏ.వో. గోపినాథ్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పురుగుమందులు వినియోగంపై రైతులకు అవగాహన



**రణస్థలం, జనవరి 19, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం రణస్థలం -1 రైతు సేవా కేంద్రం పరిధిలో రైతులు తో రబీ సీజన్ మొక్క జొన్న పంట లో జిఎపి పొలంబడి కార్యక్రమం ని నిర్వహించడం జరిగింది. ఈ పొలంబడి 14 వారాలు కార్యక్రమం ని ప్రతి వారం ఎధావిధిగా నిర్వహించాలని రైతులు కి మండలం వ్యవసాయ అధికారి డి.విజయ్ భాస్కర్ తెలియజేశారు. పొలం పరిసరాల విశ్లేషణ లో మిత్ర పురుగులు, శత్రు పురుగులు సంఖ్య ని లెక్కించడం, పురుగు ఉధృతి ని బట్టి పురుగు మందులు వినియోగం పై రైతులు కి అవగాహన కల్పించారు. ఎక్కువ ఘాడత ఉన్న మందులు ముందు గా వేయడం వలన తరువాత ఏ మందులు వేసిన పని చేయవని, అందుకే మందులు మార్చి పిచికారీ చేయాలనీ రైతులు కి వివరించారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ , విఏఏ మరియు ఏపీసీఎనఎవతీతీచఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంపద కేంద్రం నిర్వహణపై నిర్లక్ష్యం పై ఎండిఓ ఆగ్రహం




**చోడవరం(రావికమతం), జనవరి 19, మేజర్‌న్యూస్:** మండలంలో గంధవరం పంచాయతీలో సంపద తయారీ కేంద్రం నిర్వహణపై పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఎండిఓ ఎన్. సీతారామస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంపద తయారీ కేంద్రం నిర్వహణ మొక్కుబడిగా ఉందని మండిపడ్డారు. కంపోస్ట్ తయారీకి ఉపయోగించే వర్మీలు కేంద్రంలో లేకపోవడంపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయ ఆవరణ లో పిచ్చి మొక్కలను స్వయంగా ఆయనే తొలగించారు. పారిశుద్ధ్య సిబ్బందికి ప్రభుత్వం పెంచిన వేతనం 10వేల రూపాయలు ఇవ్వకపోవడంపై ఆక్షేపించారు.

## అంగరంగ వైభవంగా గ్రామ దేవతల తీర్థాలు

### – అమ్మవార్లనుదర్శించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



**దేవరాపల్లి, జనవరి 19, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాలలో సోమవారం గ్రామ దేవతల తీర్థాలు అంగరంగ వైభవంగా జరిగాయి. కాశీ పురంలో పరిదేశమ్మ తల్లి, ముసిడిపల్లిలో దుర్గాలమ్మ, కలిగొట్లలో పైడితల్లమ్మ, తినిగిపోడులో సామలమ్మ తల్లి తీర్థాలతో పల్లెలన్నీ కోలాహాలంగా మారాయి. ఆయా గ్రామాల అమ్మవార్ల తీర్థాలు సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ నాలుగు గ్రామాలలో తీర్థ మహోత్సవాలకు అధిక సంఖ్యలో ప్రజలు తరలి రావడంతో గ్రామీణ ప్రాంతాలు కిటకిటలాడాయి. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ఆయా గ్రామాల కమిటీలు అన్ని ఏర్పాట్లు చేశారు. తీర్థ మహోత్సవాల సందర్భంగా ఆయన గ్రామాలలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, కూటమి శ్రేణులు పాల్గొని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ తీర్థాలను పురస్కరించుకొని కలిగొట్లలో గుర్రం పందెం పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 15 గుర్రాలు పాల్గొన్నాయి. అనంతరం ఆయా గ్రామాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు భారీ నగదు బహుమతులను అందజేశారు. తీర్థాలు సందర్భంగా గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎసచవతీతీచ వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## నర్సీపట్నం డివిజన్ విద్యుత్ శాఖ ఈఈగా రామకృష్ణ బాధ్యతలు స్వీకారం



**నర్సీపట్నం, జనవరి 19, మేజర్‌న్యూస్:** నర్సీపట్నండివిజన్ విద్యుత్ శాఖ ఈఈగా రామకృష్ణ తమ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పెదబొడ్డేపల్లిలోని విద్యుత్ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఈఈ అప్పారావుకు అనకాపల్లికి బదిలీ అయినట్లు విద్యుత్తు శాఖ అధికారులు తెలిపారు . కశింకోటలో పనిచేస్తున్న రామకృష్ణను డి ఈ త్రినాధరావు ఏ ఈ మనోజ్ తదితర అధికారులు అభినందించారు.

## ఆర్డీవో కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



**నర్సీపట్నం, జనవరి 19, మేజర్‌న్యూస్:** సంచలన నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను నర్సీపట్నం ఆర్డిఓ కార్యాలయంలో ఏవో సత్యనారాయణ. ఆర్ ఐ నాయుడు. డిటి వాసు పిజిఆర్ఎస్‌కు వచ్చిన అధికారులు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏవో మరియు అధికారులు మాట్లాడుతూ పత్రికలో వచ్చిన వార్తలు బాగా వస్తున్నాయని క్యాలెండర్ అద్భుతంగా ఉందని నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.



**మునగపాక, జనవరి 19, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మేజర్ పంచాయతీ లో విపరీతంగా చెత్త పేరుకుపోవడంతో వల్ల సుమారు ఈ రోజుకి 5 పెద్ద లారీలు తో చెత్తను ఉదయం విశాఖపట్నం జిందాల్ కంపెనీకి పంపడం జరిగిందిని గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు ఉదయం 5 గంటల నుంచి లారీ ద్వారా జిందాల్ కంపెనీకి తరలిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎన్ రమేష్,గుమస్తా ఆళ్ళ వీరు నాయుడు, పంచాయతీ కార్మికులు వినోదు, సూర అప్పారావు, గణపతి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పోరేషన్ ఆర్థిక రుణాలు యాక్షన్ ప్లాన్ విడుదల

### – ఏప్రిల్ 11 నుండి మే 20 వరకు లోన్స్ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్స్



**నర్సీపట్నం, జనవరి 19, మేజర్‌న్యూస్:** ఎస్సీ లబ్ధిదారుల కోసం కూటమి ప్రభుత్వం 2025 – 26 సంవత్సరానికి ఎస్సీ కార్పోరేషన్ ద్వారా పలు యూనిట్ల ప్రాతిపదికన ఆర్థిక చేయూత రుణాలు అందించడానికి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. దీని ప్రకారం ఏప్రిల్ 11 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్స్ ప్రారంభం అవుతాయి. ఇందులో మెడికల్ షాపు, మెడికల్ ల్యాబ్, ఎలెక్ట్రిక్ బ్యాటరీ ఛార్జింగ్ యూనిట్, ఎలెక్ట్రిక్ ఆటో, పాసింజర్ కార్ (4 వీలర్), గూడ్స్ ట్రక్ తదితర యూనిట్ల ద్వారా అవకాశం కల్పించనున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిదియ్య తెలిపారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



**రావికమతం, జనవరి 19, మేజర్‌న్యూస్:** గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ సోమవారం మరణించారని కొత్తకోట ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. మండలంలో జెడ్ బెన్నవరం పంచాయతీ కిత్తంపేటకు చెందిన కర్రీ శ్రీను21 ఈనెల 17న గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు ఆపస్మారక స్థితికి చేరుకున్న యువకుడును చికిత్సకై ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తల్లి తండ్రి తరచూ గొడవలు పడుతుండడం పై మనస్థాపానికి గురై ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నమణి ఎస చెప్పారు.

## జిల్లా టిడిపి అధ్యక్షులకి అభినందనలు



**మునగపాక, జనవరి 19, మేజర్‌న్యూస్:** జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబుని నూతనంగా ఎన్నికైన తరువాత సోమవారం రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,తిమ్మరాజుపేట పిఏ చైర్మన్ శరగడం జగ్ అప్పారావు మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో కూటమి అభ్యర్థులు గెలిపి ధ్యేయంగా కలిసి పనిచేయాలని అన్నారు.

## సామాజిక వారిదికి సేవ పురస్కారం




**దేవరాపల్లి, జనవరి 19, మేజర్‌న్యూస్:** సేవా రంగంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దేవరాపల్లి మండలం రైవాడకు చెందిన 'హెల్ప్ ఫుల్ హాండ్స్ సామాజిక వారధి (హెచ్ హెచ్ ఎస్ వి) సంస్థకు జాతీయ స్థాయి పురస్కారం లభించింది. తమిళనాడులోని తిరుపూర్‌లో ఈ నెల 12న జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఇండియన్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఈ పురస్కారాన్ని అందజేశారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సామాజిక సేవ విభాగంలో ఈ సంస్థను ఎంపిక చేశారు. రైవాడ గ్రామంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అబోతు రమణను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.గత పదేళ్లుగా 20 మంది యువకులతో కూడిన ఈ సంస్థ గ్రామంతో పాటు మండల వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. శంకర్ ఫౌండేషన్ సహకారంతో కంటి వైద్య శిబిరాలు, రక్తదానం, పేద విద్యార్థులకు ఫీజుల చెల్లింపు వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్య మెరుగుదల, బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాల సాధనపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జాతీయ స్థాయిలో తమకు గుర్తింపు రావడం పట్ల సంస్థ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్ & ప్రెసిడెంట్ అబోతు రమణ మాట్లాడుతూ.. నిస్వార్థంగా చేస్తున్న సేవకు జాతీయ గుర్తింపు లభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు తమపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. తమ ప్రయాణంలో సహకరించిన సభ్యులకు, ప్రోత్సహించిన గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రేమ పేరుతో మోసం చేసిన వ్యక్తి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

### – డి.ఎస్.పి దర్యాప్తు తదుపరి చర్యలు తీసుకుంటాం.. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్



**నర్సీపట్నం, జనవరి 19, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం గ్రామం, ఎస్సీ కాలనీకి చెందిన మహిళ ప్రేమ పేరుతో మోసం చేశారని పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది అని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్ తెలిపారు. వివరాల ప్రకారం. ఆమె 2019 సంవత్సరంలో నర్సీపట్నంలోని రిషి డిగ్రీ కాలేజీలో డిగ్రీ చదువుతున్న సమయంలో తన ఇంటర్ క్లాస్?మేట్ అయిన నకనబోయిన ప్రదీప్ తనను ప్రేమిస్తున్నానని చెప్పి వివాహం చేసుకుంటానని నమ్మించి పలుమార్లు శారీరక సంబంధం పెట్టుకొన్నట్లు ఆమె తెలిపిందని తెలియజేశారు. ఆమె ఎస్సీ కులానికి చెందినదనే కారణంతో వివాహానికి నిరాకరించి, కులపరమైన దూషణలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా గ్రామ పెద్దలు రాజీ చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో, 19.01.2026 న ఉదయం 11.00 గంటలకు ఆమె నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాది చేయగా, ఫిర్యాదు ఆధారంగా నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్?లో సంబందిత సెక్షన్స్ క్రింద కేసు నమోదు చేయబడింది. ఎస్సీ, ఎస్టీ కేసును నర్సీపట్నం డీఎస్పీ శ్రీ పి.శ్రీనివాసరావు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటారు అని తెలియజేదమైనది.

# పోర్టబుల్ మీడియాతో ముప్పు..

**– చిన్న నిర్లక్ష్యం పెద్ద నష్టానికి దారి తీస్తుంది**

**: సీపీ శంఖబ్రత బాగ్చి హెచ్చరిక**




**విశాఖ క్రైం, జనవరి 19, మేజర్‌న్యూస్:** పెన్‌డ్రైవ్‌లు, ఎక్స్‌టర్నల్ హార్డ్‌డిస్క్‌లు,ఎస్‌డీ కార్డులు వంటి పోర్టబుల్ మీడియా వినియోగంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి హెచ్చరించారు.ఆధునిక సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఈ చిన్న పరికరాల ద్వారానే ప్రమాదకరమైన మాల్వేర్ వైరస్‌లు కంప్యూటర్లలోకి చొరబడుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చిన లేదా అనుమానాస్పదంగా కనిపించే యూఎస్బీ డ్రైవ్‌లను నేరుగా కంప్యూటర్‌కు అనుసంధానం చేయడం అత్యంత ప్రమాదకరం. ఒక్కసారి వైరస్ సిస్టమ్‌లోకి ప్రవేశిస్తే,వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, కార్యాలయ డేటా అన్నీ క్షణాల్లో దోపిడీకి గురయ్యే అవకాశం ఉందని తెలిపారు.ముఖ్యంగా కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ విభాగాల్లో పోర్టబుల్ మీడియా వాడకం ఎక్కువగా ఉంటుందని, అక్కడ చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద స్థాయి సైబర్ దాడులకు దారి తీస్తుందని సీపీ పేర్కొన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ యూఎస్బీ లేదా ఇతర స్టోరేజ్ పరికరాలను ఉపయోగించే ముందు తప్పనిసరిగా యాంటీ-వైరస్ లేదా యాంటీ-మాల్వేర్ సాఫ్ట్‌వేర్‌తో స్కాన్ చేయాలని సూచించారు. అలాగే కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ పరికరాల్లో భద్రతా సాఫ్ట్‌వేర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని, అనవసర లింక్‌లపై క్లిక్ చేయకుండా, అనుమానాస్పద ఫైళ్లను డౌన్‌లోడ్ చేయకుండా జాగ్రత్త వహించాలని ప్రజలకు సూచించారు. "డేటా భద్రత అంటే వ్యక్తిగత బాధ్యత. మన జాగ్రత్తే మన రక్షణ" అని సీపీ అన్నారు. సైబర్ నేరాలకు గురైన వారు ఎలాంటి సంకోచం లేకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ పిలుపునిచ్చారు. సమయానికి ఫిర్యాదు చేస్తే నష్టాన్ని చాలా వరకు తగ్గించవచ్చని తెలిపారు. చివరగా, డిజిటల్ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అప్రమత్తతను కూడా అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని, చిన్న జాగ్రత్తే పెద్ద ప్రమాదాన్ని అడ్డుకుంటుందని సీపీ స్పష్టం చేశారు.

# విద్యుత్ టారిఫ్లపై ప్రజా అభిప్రాయ సేకరణ

**విశాఖపట్నం, జనవరి 19, మేజర్‌న్యూస్:** గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ (APERC) ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటైల్ విద్యుత్ సరఫరా టారిఫ్ పై ధరఖాస్తులపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ హైబ్రిడ్ విధానంలో నిర్వహించనున్నట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్), APEPDCL, విశాఖపట్నం వారు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా విచారణలు క్రింది తేదీలు, ప్రదేశాల్లో నిర్వహించబడనున్నాయి :20-01-2026 (మంగళవారం) -తిరుపతి 22-01-2026 (గురువారం) ఌ 23-01-2026 (శుక్రవారం)- విజయవాడ, 27-01-2026 (మంగళవారం)-కర్నూలు.. ఈ విచారణలు హైబ్రిడ్ మోడ్ ద్వారా నిర్వహించబడతాయి. ఉదయం 10.30 గంటల నుంచి 1.30 గంటల వరకు ప్రత్యక్ష (In-person) విధానంలో, మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 4.30 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ (VC) ద్వారా జరుగుతాయి. ప్రజలకు విస్తృతంగా అందుబాటులో ఉండేలా, ఈ ప్రజా విచారణల ప్రత్యక్ష ప్రసారం ఫేస్ బుక్, ఎక్స్, వాట్సాప్, యూట్యూబ్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా నిర్వహించబడుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం కల్పించబడుతుందని పేర్కొన్నారు. ప్రజా విచారణల లైవ్ స్ట్రీమింగ్ లింకులను స్థానిక దినపత్రికల ప్రకటన ద్వారా ముందుగానే ప్రజలకు తెలియజేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ప్రజాప్రతినిధులు సంబంధిత సంస్థలు మరియు ఆసక్తిగల ప్రజలు ఈ ప్రజా విచారణలో ప్రత్యేకంగా గాని వీడియో కాన్ఫరెన్స్ లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ఈ క్రింది తెలిపిన విద్యుత్ కార్యాలయంలో పాల్గొని తమ అభిప్రాయాలు సూచనలు తెలియజేయాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్), APEPDCL, విశాఖపట్నం వారు విజ్ఞప్తి చేశారు. సూపరింటెండింగ్ ఇంజనీర్/సర్కిల్ కార్యలయం ఌ జోన్-1/విద్యుత్ శాఖా భవన్/విశాఖపట్నం - 9440812487, 9440812488, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ / డివిజన్ కార్యలయం / విద్యుత్ శాఖా భవన్ / జోన్--2/కంచరపాలెం - 9440812489, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ / డివిజన్ కార్యలయం / విద్యుత్ శాఖా భవన్ / జోన్ -- 3 / మధురవాడ - 9490606924... అభిప్రాయాలు చెప్పదలచుకున్నవారు ముందుగానే https://www.eliveevents.com/aperc 2026 వెబ్ సైట్ నందు పేర్లు నమోదు చేసుకోవలెనని, నమోదు చేయనివారు విద్యుత్ నియంత్రణ మండలి అనుమతి తీసుకుని అభిప్రాయాలు తెలుపవచ్చని కోరుచున్నాము.

## భూసంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించాలి

**– పి జిఆర్.ఎస్ కు-91, రెవెన్యూ క్లినిక్ కు- 218 అర్జీలు**

**: జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 19, మేజర్‌న్యూస్:** భూ సంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని. పి జి ఆర్ ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం-1 , 2 లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు లు వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజను, మండల, గ్రామస్థాయిలలో నిర్వహించే పిజిఆరచవతీతీచస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరయి ఆయా స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాల ని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్ లో 91 మరియు రెవిన్యూ క్లినిక్ లో 218 అర్జీలు మొత్తం 319 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి, బిజెఆర్ఎస్, ఎన్ఎఓబి, ఎపిఐఐసి, ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, మనోరమ, రామ మాణి, అనిత, సిపిఓ జి.రామారావు, డ్వామా, మెప్మా, ఐ సి డి ఎస్, గృహనిర్మాణ పధక సంచాలకులు శిస్టు రవీంద్ర, కె సరోజినీ, సూర్య లక్ష్మి, శ్రీనివాస్, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి సుదీర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత అమ్మవారి సంబరాల్లో పాల్గొన్న మాజీ స్పీకర్ దంపతులు



**ఆమదాలవలస, జనవరి 19, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా సంతకవిటి మండలం సురవరం గ్రామంలో ఉన్న గ్రామదేవత బాల అన్నమ్మ తల్లి పేరంటాల సంబరాలలో మాజీ స్పీకర్, శ్రీకాకుళం వైయస్సార్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం దంపతులు సోమవారం అమ్మవారిని దర్శించుకున్నారు. గత మూడు రోజులుగా నిర్వాహకులు గ్రామ దేవత ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆ కార్యక్రమానికి తమ్మినేని సీతారాం కుటుంబ సమేతంగా వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు, గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు ముందుగా తమ్మినేనికి స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి, అమ్మవారు చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో సంతకవిటి మండలం వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పశు వైద్య శిబిరాలు



**పరవాడ , జనవరి 19, మేజర్‌న్యూస్:** మండలంలో గల వాడచీపురుపల్లి వెస్ట్ మరియు గొర్లెవానిపాలెం లో సోమవారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి ప్రారంభించి ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు మరియు పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాలకు అధ్యక్షతన వహించారు. కాలానుగుణంగా పాడి పశువులలో వచ్చే వ్యాధులు మరియు గర్భకోశ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు,గర్భ నిర్ధారణ వీర్యం గురించి అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ ఉచిత ఆరోగ్య శిబిరాలలో సుమారు 267 పాడి పశువులకు వైద్య పరీక్షలు, చికిత్సలు,చూడి తనిఖీలు,గర్భకోశ వ్యాధులకు చికిత్సలు మరియు లేగదూడలకు,గొర్రెలు,మేకలు మరియు కోళ్లకు నట్టలు నివారణ మందులు మరియు పశువులు తగిన వయస్సులో ఎద రావడానికి మందులు,ఖనిజ మిశ్రమం ప్యాకెట్లు పాడి రైతులకు అందజేసారు.ఈ శిబిరాలలో వాడ చీపురుపల్లి పశువైద్యులు డా.పోతురెడ్డి సురేష్ కుమార్, లంకెలపాలెం పశు వైద్యులు డా.మట్టా అనూష ఈ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ శిబిరంలో పశువైద్యులు డా. సురేష్ కుమార్ మరియు డా.అనూష పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరంలో ఈ శిబిరానికి హాజరైన పాడి రైతులందరికీ పాల దిగుబడి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పరవాడ సహాయ సంచాలకులు డా. రామకృష్ణ కీర్తి పశువులలో సకాలం లో ఎద గుర్తించుట, చూలు కట్టు విధానం మరియు ఎక్కువ శాతం ఆడ పెయ్యలు పుట్టే లింగ నిర్ధారిత వీర్యం మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న పశు బీమా పథకం,ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఇలాంటి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో నాయకులు గ్రామపెద్దలు,నాయకులు పశు సంవర్ధక సహాయకులు పద్మావతి,నూకరత్నం, భాస్కర్,లక్ష్మణ్, శ్రీనివాస్ గోపాలమిత్ర శ్రీను తదితరులతో పాటు. 1962 పశు సంచార వాహనం(అంబులెన్స్) సిబ్బంది డా. ఖైరున్నీసా,నందిని,దివ్య కిరణ్ కూడా ఈ పశువైద్య శిబిరాలలో పాల్గొన్నారు.

## డ్రగ్స్ వినియోగంపై అవగాహన కార్యక్రమం






**ఆనందపురం, జనవరి 19, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆనందపురం పి.ఎస్. సీఐ వాసు నాయుడు పోలీస్ సిబ్బందితో కలిసి సోమవారం మండల పరిధిలోని పలు కాలేజీలు, స్కూల్స్‌ను సందర్శించి విద్యార్థులకు డ్రగ్స్ వినియోగంతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు.డ్రగ్స్‌కు అలవాటు పడితే ఆరోగ్యపరమైన సమస్యలతో పాటు భవిష్యత్ నాశనం అవుతుందని, చట్టపరమైన కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని విద్యార్థులకు వివరించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి చదువుపై, కెరీర్ పై దృష్టి సారించాలని సూచించారు.అదే విధంగా వేములవలస జంక్షన్?లో కూడా ప్రజలకు డ్రగ్స్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంవిపి రైతు బజార్ను సందర్శించిన శివయ్య



**విశాఖపట్నం, జనవరి 19, మేజర్‌న్యూస్:** నగరంలోని ఎంవీపీ కాలనీ రైతు బజార్ను సోమవారం ఐఎస శివయ్య సందర్శించి, పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయన రైతు బజార్ పరిసరాలను, ఆర్వో వాటర్ ప్లాంట్ను, టాయిలెట్స్ మెంటైనెన్స్ ను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. రైతు బజార్ కార్యాలయంలో ఉన్న రికార్డులను పరిశీలించి తనిఖీ చేసారు. రైతు బజార్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని, రైతులను, వినియోగ దారులను కోరారు. బజారులోని రైతులతోను, డ్వాక్రా సంఘాల సభ్యులతోను మాట్లాడి రైతు బజార్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సౌకర్యాలను తెలుసుకున్నారు. రైతులందరికీ ముందు చూపుతో హెల్త్ ఇన్సూరెన్స్ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ అధికారి కె.వరహాలు, సహాయకుడు కనక రాజు, రైస్ కౌంటర్ మురళి, వాచ్ మన్ దేముడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సీపీ శంఖబ్రత బాగ్చి

- పోలీసు పీజీఆరస్ లో 75 ఫిర్యాదులు
- ఫిర్యాదుదారుల సమస్యను శ్రద్ధగా ఆలకించిన సిపి..
- ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలి..
- అధికారులకు స్పష్టమైన ఆదేశం




(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వేగవంతంగా పరిష్కరించడమే లక్ష్యంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నగర వాసుల్లో విశేష స్పందన వస్తుంది.ఈ పీజీఆరచవతీతీచస్ వేదికలో నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి మొత్తం 75 ఫిర్యాదులను స్వీకరించారు.పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వినిపించారు. భూ వివాదాలు,కుటుంబ తగాదాలు,మోసాలు, ఆన్‌లైన్ మోసాలు, బెదిరింపులు,ట్రాఫిక్ సమస్యలు,పాత కేసుల పురోగతిపై ఫిర్యాదులు వంటి అనేక అంశాలపై ప్రజలు తమ సమస్య ను వ్యక్తం చేశారు.ప్రతి ఫిర్యాదును సీపీ డా. శంఖబ్రతబాగ్చి వ్యక్తిగతంగా పరిశీలించి, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడారు.సమస్యల స్వభావాన్ని తెలుసుకుని, సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేస్తూ,చట్టపరంగా వేగంగా పరిష్కారం చూపాలని సూచించారు.నిర్లక్ష్యం వహించినట్లయితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల సమస్యలే పోలీస్ శాఖకు ప్రథమ ప్రాధాన్యం. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, నేరుగా కమిషనర్ కార్యాలయంలోనే సమస్యలకు పరిష్కారం చూపడమే ఈ వేదిక లక్ష్యం అని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అనేక పాత కేసులు మళ్లీ పరిశీలనకు వచ్చాయని,నిజమైన బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజలు--పోలీసుల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో డీసీపీ,ఏడీసీపీ లు,ఏసీపీలు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొని, ఫిర్యాదుల పరిష్కారంపై వెంటనే చర్యలు చేపట్టడానికి సంబత స్టేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# యోగివేమన జయంతి సందర్భంగా సీపీ ఘన నివాళులు...

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)



దార్శనికుడు,ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగివేమన జయంతిని పురస్కరించుకుని నగర పోలీస్ కమిషనర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డా. శంఖబ్రత బాగ్చి ఘనంగా నివాళులు అర్పించారు.తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన యోగివేమన చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సీపీ డా. శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ,తెలుగు సాహితీ చరిత్రలోనే కాకుండా సామాజిక పరిణామాల్లోనూ యోగివేమన తనదైన ముద్ర వేశారని అన్నారు. సుమారు 350 సంవత్సరాల క్రితమే సమాజంలో వ్యాప్తి చెందిన మూఢాచారాలు, కులభేదాలు, అంధవిశ్వాసాల నిర్మూలన కోసం యోగివేమన తన పద్యాల ద్వారా ప్రజలను చైతన్యపరిచిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. "విశ్వదాభి రామ వినురవేమా" అంటూ సరళమైన పద్యాల్లో చెప్పిన నీతి సూత్రాలు నేటికీ సమాజానికి దిక్సూచి వంటివని పేర్కొన్నారు. మానవతావాదం, సమానత్వం, నైతిక విలువలపై వేమన చేసిన బోధనలు కాలాతీతమని, ముఖ్యంగా యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని జీవన విధానంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. యోగివేమన జయంతి సందర్భంగా ఆయన బోధనలు మరింత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలని, సమాజ మార్పుకు అవి ప్రేరణగా నిలవాలని నగర సీపీ ఆకాంక్షించారు.

# జివిఎంసి పీజీఆరస్ కు 57 వినతులు



**విశాఖపట్నం, జనవరి 19, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 57 వినతులు వచ్చినట్టు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరం లో జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జివిఎంసికి సంబంధించి 57 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించనట్టు తెలిపారు. అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 04, ఈస్ట్ జోన్ కు 07, వెస్ట్ జోన్ కు 08, నార్త్ జోనుకు 06, సౌత్ జోన్ కు 02, పెందుర్తి జోన్ కు 07, అగనంపూడి జోన్ కు 01, గాజువాక జోన్ కు 07, అనకాపల్లి జోన్ కు 01, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 14 ఫిర్యాదులు వచ్చినట్టు తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ ౘ అకౌంట్సు విభాగమునకు 03, రెవెన్యూ విభాగమునకు 04, ప్రజారోగ్య విభాగమునకు 04, పట్టణ ప్రణాళిక విభాగమునకు 30, ఇంజినీరింగు విభాగమునకు 15, మొక్కల విభాగమునకు 01 కలిపి మొత్తంగా 57 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమిషనరు కేతన్ గార్గ్ మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదుదారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని, పిజిఆరచవతీతీచస్ కార్యక్రమం పూర్తయిన అనంతరం వచ్చిన ఫిర్యాదులపై అన్ని విభాగాల అధికారులు ఆయా వినతులపై ఫిర్యాదుదారులను సంప్రదించి వెంటనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, పి. నల్లనయ్య ,ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, కార్యదర్శి బి.వి.రమణ, పర్యవేక్షక ఇంజనీర్లు పళ్ళమరాజు, ఏడుకొండలు ,సంపత్ కుమార్, ఇంచార్జి డిడిహెచ్ వాసుకి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు,డిసీపీ లు, ఏసీపీ లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, బయాలజిస్ట్, ఆరచవతీతీచఫచవతీతీచ కృపావరం, ఎస్టేట్ ఆఫీసర్ పి.ఎస్ .నాయుడు తదితరులు పాల్గొన్నారు.

